ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమీకరించే అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముంగిటకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం



తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

భారత్-బెలారస్ మధ్య సాంస్కృతిక సహకార ఒప్పందం

- న్యూఢిల్లీలో ఇరు దేశాల ప్రతినిధుల ద్వైపాక్షిక సమావేశం
- నాటకరంగం, మ్యూజియంలు, దృశ్యకళల్లో పరస్పర సహకారం
- సాంస్కృతిక ఉత్సవాలు, ప్రజల మధ్య సంబంధాల బలోపేతానికి ప్రణాళిక



SATURDAY 21TH NOVEMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 244 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 21 నవంబర్ , 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :244 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJ-GIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



రేవంత్ ప్రభుత్వంపై కేపీ పాల్ తీవ్ర విమర్శలు

- క్రైస్తవులు, దళితులు, చర్చిలపై దాడులు పెరిగాయంటూ ఆరోపణ
- యువతులపై దాడి ఘటనలో పోలీసుల తీరుపై ప్రశ్నలు
- మరో మూడు నెలల్లో రేవంత్ సీఎం పదవిలో ఉండరంటూ వ్యాఖ్యలు

హైదరాబాద్, నవంబర్ 20 (అక్షరం న్యూస్)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేపీ పాల్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో క్రైస్తవులు, దళితులు, చర్చిలపై దాడులు పెరిగిపోయాయని ఆరోపించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పనితీరు, పోలీసుల వ్యవహారశైలిపై పలు ప్రశ్నలు సంధించారు.

బాలకృష్ణకు కళారంగంలో

విశిష్ట పురస్కారం

- తెలుగు విశ్వవిద్యాలయం నుంచి గౌరవం అందించే ప్రతిపాదన
- సినీ సేవలు, తెలుగు భాషాభిమానానికి గుర్తింపు
- బసవతారకం ఆసుపత్రి సేవలకూ ప్రాధాన్యం



జనాభాతో పాటు రాష్ట్రాల ఆర్థిక ప్రగతినీ

పరిగణనలోకి తీసుకోవాలి

- లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై సీఎం రేవంత్ అభిప్రాయం
- దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యానికి భంగం కలగకూడదని స్పష్టీకరణ
- 'తెలంగాణ రైజింగ్ 2047'తో రాష్ట్రాభివృద్ధికి ప్రణాళిక
- విద్య, నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడులకు ప్రాధాన్యత

హైదరాబాద్, నవంబర్ 20 (అక్షరం న్యూస్)

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో జనాభాను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోకుండా, రాష్ట్రాల ఆర్థిక ప్రగతికి కూడా సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

వివరాలు 2లో





కేంద్ర బడ్జెట్ 2027-28పై తొమ్మిదో ముందస్తు సంప్రదింపులు

- గృహ నిర్మాణం, పట్టణీకరణ, సాంస్కృతిక రంగాల ప్రతినిధులతో సమావేశం
- న్యూఢిల్లీలో సమావేశానికి అధ్యక్షత వహించిన నిర్మలా సీతారామన్
- వివిధ రంగాల నిపుణులు, భాగస్వాముల అభిప్రాయాల స్వీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 20(అక్షరం న్యూస్)

కేంద్ర బడ్జెట్ 2027-28 రూపకల్పనలో భాగంగా కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తొమ్మిదో ముందస్తు బడ్జెట్ సంప్రదింపుల సమావేశానికి అధ్యక్షత వహించారు.

వివరాలు 2లో

ప్రధాని మోదీని కలిసిన ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి

- దేవభూమి ప్రత్యేక ఉత్పత్తులను అందజేసిన ముఖ్యమంత్రి
- మలారి సంప్రదాయ ఉన్ని వస్త్రాలు బహూకరణ బదరీ
- నెయ్యి, హర్సిల్ రాజ్మా, ఎర్ర బియ్యం కానుకగా అందజేత
- హరిద్వార్ కుంభమేళా-2027కు గుర్తుగా గంగమ్మ ప్రతిరూపం

న్యూఢిల్లీ, నవంబర్ 20

(అక్షరం న్యూస్)



ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి శుక్రవారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన సంప్రదాయ, స్థానిక ఉత్పత్తులను ప్రధానమంత్రికి బహూకరించారు. దేవభూమి ప్రత్యేకతను ప్రతిబింబించేలా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వస్తువులను కానుకలుగా అందజేశారు. మలారి ప్రాంతానికి ప్రత్యేకమైన సంప్రదాయ చేతితో నేసిన 'పత్తి' వస్త్రంతో పాటు, అక్కడి ఉన్నితో తయారుచేసిన 'డోర్ఖా' దుస్తులను ధామి ప్రధానమంత్రికి అందించారు.

వివరాలు 2లో

మెడికల్ టూరిజంలో హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- ఆరోగ్య రంగంలో తెలంగాణను ప్రపంచానికి ఆదర్శంగా నిలపడమే లక్ష్యం
- ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సంస్థలు భాగస్వాములు కావాలి
- వైద్య సేవలు, వైద్య విద్య, నైపుణ్యాల అభివృద్ధిపై సమీక్ష

హైదరాబాద్, నవంబర్ 20 (అక్షరం న్యూస్)



ఆరోగ్య రంగంలో తెలంగాణను ప్రపంచానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఈ లక్ష్య సాధనలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలకు చెందిన వైద్యులు, ఆసుపత్రుల యాజమాన్యాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌కు ఉన్న వైద్యరంగ సామర్థ్యాన్ని మరింత విస్తరించి, మెడికల్ టూరిజంలో నగరాన్ని ప్రపంచస్థాయి కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ హెల్త్‌కేర్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆరోగ్య రంగాల్లో చోటుచేసుకుంటున్న మార్పులు, తెలంగాణలో వైద్య సేవల విస్తరణ, మెడికల్ టూరిజం అభివృద్ధి, వైద్య విద్య, వైద్య నిపుణుల నైపుణ్యాల పెంపు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను అంతర్జాతీయ అవసరాలకు అనుగుణంగా మరింత అభివృద్ధి చేయడంపై సమీక్షించారు.

వివరాలు 2లో

పెద్దమ్మ తల్లి బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎంపీ

- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ
- భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలు బీజేపీ జిల్లా, రాష్ట్ర నాయకుల హాజరు
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

మేడ్చల్, నవంబర్ 20(అక్షరం న్యూస్)

మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ గంగాధర్‌పల్లిలో నిర్వహించిన శ్రీశ్రీ పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.గంగాధర్‌పల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

వివరాలు 2లో



వైద్యులు మానవత్వం, సేవాభావానికి ప్రాధాన్యమివ్వాలి: రాష్ట్రపతి

- వైద్య వృత్తిలో నైతిక విలువలు పాటించాలని సూచన
- కరుణ, సున్నితత్వంతో రోగులకు సేవలందించాలని పిలుపు
- వైద్య విద్య, ఆరోగ్య మౌలిక వసతుల్లో భారత్ పురోగతి
- 324 మంది వైద్య విద్యార్థులకు పట్టాలు.. 58 బంగారు పతకాలు ప్రదానం

న్యూఢిల్లీ, నవంబర్ 20

(అక్షరం న్యూస్)



వైద్య వృత్తిలోకి అడుగుపెడుతున్న యువ వైద్యులు నైతిక విలువలను కచ్చితంగా పాటించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రోగులకు చికిత్స అందించే సమయంలో కరుణ, సున్నితత్వం, మానవత్వంతో వ్యవహరించాలని, మానవ సేవను వైద్య వృత్తిలో అత్యంత ముఖ్యమైన బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రి 12వ స్నాతకోత్సవంలో ఆమె ప్రసంగించారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్య విద్య పూర్తిచేసుకుని వృత్తిలోకి ప్రవేశిస్తున్న యువతకు రాష్ట్రపతి పలు సూచనలు చేశారు. వైద్యుల బాధ్యత కేవలం వ్యాధులకు చికిత్స అందించడంతోనే ముగియదని, రోగుల పట్ల మానవీయ దృక్పథం కలిగి ఉండటం కూడా అంతే ముఖ్యమని వివరించారు. వైద్య సేవల్లో నైతిక ప్రమాణాలను పాటిస్తూ, ప్రతి రోగి పట్ల గౌరవం, సానుభూతితో వ్యవహరించాలని సూచించారు.

వివరాలు 2లో

జనాభాతో పాటు రాష్ట్రాల ఆర్థిక ప్రగతినీ పరిగణనలోకి తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్, నవంబర్ 20

(అక్షరం న్యూస్)

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో జనాభాను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోకుండా, రాష్ట్రాల ఆర్థిక ప్రగతికి కూడా సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో ఏబీపీ నెట్‌వర్క్ నిర్వహించిన 'ది సదరన్ రైజింగ్ సమ్మిట్--2026' మీడియా కాంక్లేవ్‌లో పాల్గొన్న ఆయన పునర్విభజన, దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం, దేశాభివృద్ధి నమూనా, తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.జనాభా ఆధారంగా మాత్రమే లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాలకు అధిక స్థానాలు దక్కితే దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం తగ్గి, కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుపై కూడా ప్రభావం పడే పరిస్థితి వస్తుందని అభిప్రాయపడ్డారు. అందువల్ల రాష్ట్రాల స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ), జనాభా రెండింటినీ పరిగణనలోకి తీసుకుని పునర్విభజన చేపట్టాలని సూచించారు. దేశాభివృద్ధిలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. ప్రతి పేదవాడి అభ్యున్నతే నిజమైన అభివృద్ధి అని మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వసించారని గుర్తుచేశారు. నెహ్రూ హయాంలో విద్యాసంస్థలు, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత లభించిందని తెలిపారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను మన్మోహన్ సింగ్ కొనసాగించారని పేర్కొంటూ, పేదల సంక్షేమం, అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే తమ పార్టీ అభివృద్ధి నమూనా అని వివరించారు.తెలంగాణను దేశ ఆర్థికాభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను రూపొందించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గత మూడేళ్లలో తమ ప్రభుత్వం నిర్దేశించుకున్న కార్యక్రమాల్లో 65 శాతం అమలు చేశామని, మిగిలిన వాటిని వచ్చే రెండేళ్లలో పూర్తి చేస్తామని వెల్లడించారు. పెట్టుబడులకు విస్తృత అవకాశాలు కల్పిస్తూ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామని, డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో జరిగే 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు అంతర్జాతీయ పెట్టుబడిదారులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.విద్యారంగంలోనూ పలు సంస్కరణలు చేపడుతున్నట్లు రేవంత్ రెడ్డి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు విద్యాసంస్థలకు దీటైన విద్య అందించడమే లక్ష్యమని, రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు పాఠశాలల్లోనే ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలతో విద్యార్థుల హాజరు పెరిగిందని చెప్పారు. పదో తరగతి తర్వాత కళాశాలలు దూరంగా ఉండటంతో చదువుకు దూరమవుతున్న విద్యార్థుల సమస్యను పరిష్కరించేందుకు ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్య పరిధిలోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, ఐటీఐలను ఆధునిక అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్ వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయనున్నాయని కూడా తెలిపారు.క్రీడారంగ అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ ద్వారా సుమారు 8 వేల మంది క్రీడాకారులకు అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీని ఇప్పటికే తెలంగాణకు తీసుకువచ్చామని, పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డోను కూడా రాష్ట్రానికి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. మెస్సీ తన అభిమాన క్రీడాకారుడని, గతంలో అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం మారడోనా కూడా తనకు ఇష్టమైన ఆటగాడని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్య, ఉపాధి, పెట్టుబడులు, క్రీడలు వంటి రంగాల్లో సమగ్ర ప్రణాళికతో తెలంగాణను ప్రపంచస్థాయి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

మొదటిపేజీ తరువాయి

రేవంత్ ప్రభుత్వంపై కేపీ పాల్ తీవ్ర విమర్శలు

మొదటిపేజీ తరువాయి

యువతులపై దాడికి పాల్పడినవారు కేవలం రెండు రోజుల్లోనే బెయిల్‌పై బయటకు రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో పోలీసు యంత్రాంగం విఫలమైందని ఆరోపించారు. బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు వ్యవహరించాలని డిమాండ్ చేశారు.దళితులు, మహిళలు, యువతులపై దాడులను సహించబోమని కేపీ పాల్ హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు మరోసారి చోటుచేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని వ్యాఖ్యానించారు. బాధ్యులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, అవసరమైతే గట్టిగా పోరాడతానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం జరిగేలా పోలీసు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.రాష్ట్ర రాజకీయ పరిణామాలపైనా కేపీ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మరో మూడు నెలల తర్వాత రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవిలో కొనసాగబోరని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారబోతున్నాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే ఈ వ్యాఖ్యలకు సంబంధించి ఎలాంటి ఆధారాలను ఆయన వెల్లడించలేదు. భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాల్లో తమ పార్టీ కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమవుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా తమ పార్టీ భవిష్యత్తులో పొత్తులకు సిద్ధంగా ఉంటుందని కేపీ పాల్ ప్రకటించారు. అవసరమైతే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలతోనూ పొత్తు పెట్టుకోవడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి అనుగుణంగా రాజకీయ నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. కేపీ పాల్ చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి.

కేంద్ర బడ్జెట్ 2027-28పై తొమ్మిదో ముందస్తు సంప్రదింపులు

న్యూఢిల్లీ, నవంబర్ 20(అక్షరం న్యూస్)

కేంద్ర బడ్జెట్ 2027-28 రూపకల్పనలో భాగంగా కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తొమ్మిదో ముందస్తు బడ్జెట్ సంప్రదింపుల సమావేశానికి అధ్యక్షత వహించారు. న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో గృహ నిర్మాణం, పట్టణీకరణ, సాంస్కృతిక రంగాలకు చెందిన నిపుణులు, వివిధ భాగస్వాములు పాల్గొన్నారు. ఆయా రంగాల అభివృద్ధికి సంబంధించిన అంశాలు, రాబోయే బడ్జెట్‌లో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గృహ నిర్మాణ రంగానికి సంబంధించిన నిపుణులు ఈ సమావేశంలో తమ అభిప్రాయాలను వెల్లడించారు. గృహ నిర్మాణ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, అభివృద్ధికి ఉన్న అవకాశాలు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఈ రంగానికి బడ్జెట్‌లో కల్పించాల్సిన ప్రాధాన్యతపై భాగస్వాములు తమ సూచనలు అందించారు.పట్టణీకరణ అంశం కూడా సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చింది. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ ప్రణాళిక, ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పన వంటి అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. పట్టణాభివృద్ధికి అవసరమైన ఆర్థిక వనరులు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులు తమ సూచనలు అందించారు.సాంస్కృతిక రంగ అభివృద్ధికి సంబంధించిన అంశాలపైనా సమావేశంలో చర్చించారు. సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, సంబంధిత రంగాల ప్రోత్సాహం, అభివృద్ధికి అవసరమైన సహకారం వంటి అంశాలపై భాగస్వాముల అభిప్రాయాలను కేంద్ర ఆర్థిక మంత్రి తెలుసుకున్నారు. వివిధ రంగాల అవసరాలను బడ్జెట్ రూపకల్పనలో పరిగణనలోకి తీసుకునే ఉద్దేశంతో ఈ సంప్రదింపులు నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శితో పాటు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కేంద్ర బడ్జెట్ 2027-28కు ముందు వివిధ రంగాల ప్రతినిధులతో నిర్వహిస్తున్న సంప్రదింపుల్లో భాగంగా ఈ తొమ్మిదో సమావేశం జరిగింది. నిపుణులు, భాగస్వాములు అందించిన సూచనలు బడ్జెట్ రూపకల్పనలో ఉపయోగపడనున్నాయి.

బాలకృష్ణకు కళారంగంలో విశిష్ట పురస్కారం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్, (అక్షరం న్యూస్)

టీడీపీ ఎమ్మెల్యే, సినీనటుడు నందమూరి బాలకృష్ణకు కళారంగంలో విశిష్ట పురస్కారం అందించేందుకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిపాదించినట్లు సమాచారం. సినీ రంగానికి ఆయన అందించిన సేవలు, తెలుగు భాషపై చూపుతున్న అభిమానం, సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందించాలని విశ్వవిద్యాలయం భావించినట్లు తెలుస్తోంది.సినీ నటుడిగా బాలకృష్ణ తెలుగు ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. పలు దశాబ్దాలుగా చిత్ర పరిశ్రమలో కొనసాగుతూ విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవలను పరిగణనలోకి తీసుకుని విశిష్ట పురస్కారానికి ప్రతిపాదించినట్లు సమాచారం. తెలుగు భాష, సంస్కృతి పట్ల బాలకృష్ణకు ఉన్న అభిమానాన్ని కూడా ఈ ప్రతిపాదనలో ముఖ్యమైన అంశంగా పేర్కొంటున్నారు. తెలుగు భాషా ప్రాచుర్యం, కళారంగ అభివృద్ధికి ఆయన అందిస్తున్న తోడ్పాటును గుర్తిస్తూ గౌరవించాలని విశ్వవిద్యాలయం యోచించినట్లు తెలుస్తోంది. కళాకారులకు గుర్తింపు ఇవ్వడం ద్వారా తెలుగు భాషా సాంస్కృతిక రంగాలకు ప్రోత్సాహం లభిస్తుందనే ఉద్దేశంతో ఈ ప్రతిపాదన చేసినట్లు సమాచారం.
బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు కూడా బాలకృష్ణకు ఈ గౌరవం ప్రతిపాదించడానికి మరో కారణంగా పేర్కొంటున్నారు. క్యాన్సర్ బాధితులకు చికిత్స అందించే ఈ ఆసుపత్రి సేవలను గుర్తిస్తూ ఆయన సామాజిక సేవా కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం తెలిపినట్లు సమాచారం. అయితే పురస్కారం ప్రదాన తేదీ, అధికారిక ప్రకటన, కార్యక్రమ వివరాలు వెల్లడికావాల్సి ఉంది. తెలుగు సినిమా రంగానికి చేసిన సేవలు, భాషాభిమానం, వైద్య సేవలకు గుర్తింపుగా బాలకృష్ణకు ఈ గౌరవం దక్కనుందన్న వార్త సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది.

ప్రధాని మోదీని కలిసిన ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి

మలారి ప్రాంతానికి ప్రత్యేకమైన సంప్రదాయ చేతితో నేసిన 'పత్తి' వస్త్రంతో పాటు, అక్కడి ఉన్నితో తయారుచేసిన 'డోర్ఖా' దుస్తులను ధామి ప్రధానమంత్రికి అందించారు. ఉత్తరాఖండ్‌లోని సంప్రదాయ చేనేత నైపుణ్యం, స్థానిక జీవనశైలి, పర్వత ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించే ఈ వస్త్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.రాష్ట్రానికి ప్రత్యేకమైన స్వచ్ఛమైన తేనె, బదరీ నెయ్యి, హర్సిల్ ప్రాంతపు రాజ్మా, ఎర్ర బియ్యాన్ని కూడా ముఖ్యమంత్రి బహూకరించారు. ఉత్తరాఖండ్‌లోని పర్వత ప్రాంతాల్లో లభించే ఆహార ఉత్పత్తులు, స్థానిక వ్యవసాయ ప్రత్యేకతలను పరిచయం చేయాలనే ఉద్దేశంతో వీటిని అందించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది.మరోవైపు, హరిద్వార్‌లో 2027లో జరగనున్న కుంభమేళాకు గుర్తుగా గంగమ్మ ప్రతిరూపాన్ని కూడా ప్రధాని మోదీకి అందజేశారు. గంగా నది పవిత్రత, హరిద్వార్ కుంభమేళా వైభవాన్ని ప్రతిబింబించేలా ఈ ప్రతిరూపాన్ని రూపొందించారు. కుంభమేళా నేపథ్యంలో ఉత్తరాఖండ్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను ఈ కానుక చాటిచెప్పింది. ప్రధానమంత్రితో జరిగిన ఈ సమావేశంలో ఉత్తరాఖండ్‌కు చెందిన స్థానిక ఉత్పత్తులు, సంప్రదాయ కళలు, ఆధ్యాత్మిక వారసత్వాన్ని పరిచయం చేయడం ప్రధాన అంశంగా నిలిచింది. రాష్ట్రంలోని ప్రత్యేక ఉత్పత్తులను జాతీయ స్థాయిలో ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది.

మెడికల్ టూరిజంలో హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్, నవంబర్ 20(అక్షరం న్యూస్)

ఆరోగ్య రంగంలో తెలంగాణను ప్రపంచానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఈ లక్ష్య సాధనలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలకు చెందిన వైద్యులు, ఆసుపత్రుల యాజమాన్యాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌కు ఉన్న వైద్యరంగ సామర్థ్యాన్ని మరింత విస్తరించి, మెడికల్ టూరిజంలో నగరాన్ని ప్రపంచస్థాయి కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ హెల్త్‌కేర్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆరోగ్య రంగాల్లో చోటుచేసుకుంటున్న మార్పులు, తెలంగాణలో వైద్య సేవల విస్తరణ, మెడికల్ టూరిజం అభివృద్ధి, వైద్య విద్య, వైద్య నిపుణుల నైపుణ్యాల పెంపు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను అంతర్జాతీయ అవసరాలకు అనుగుణంగా మరింత అభివృద్ధి చేయడంపై సమీక్షించారు. ఆరోగ్య రంగంలో వివిధ సంస్థల మధ్య సమన్వయం పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా సమావేశంలో అభిప్రాయాలు పంచుకున్నారు.తెలంగాణలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ప్రపంచస్థాయి వైద్య నిపుణులు, ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి వివరించారు. ఈ వనరులను సమర్థంగా సమన్వయం చేసుకుంటే అంతర్జాతీయ వైద్య రంగంలో రాష్ట్రానికి మరింత గుర్తింపు లభిస్తుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌లో ఆరోగ్యరంగ ప్రతినిధులందరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.మెడికల్ టూరిజం అభివృద్ధికి ప్రైవేటు ఆసుపత్రులతోపాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. విదేశాల నుంచి వైద్యం కోసం హైదరాబాద్‌కు వచ్చే వారికి అవసరమైన వైద్య సేవలు, సదుపాయాలను మరింత విస్తరించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సంస్థలు కలిసి పనిచేస్తే అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ వైద్య రంగ సామర్థ్యాన్ని మరింతగా చాటిచెప్పవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఫార్మా వైస్ ప్రెసిడెంట్, కౌన్సిల్ నోడల్ అధికారి డాక్టర్ కొండపల్లి సాహితి, కిమ్స్-సన్‌షైన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గురువా రెడ్డి, ఫిక్కీ సభ్యుడు సర్జన్ కెప్టెన్ డాక్టర్ విజయ్ కుమార్, రెయిన్‌బో ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్, ఐక్యరాజ్యసమితి మాజీ అధికారి డాక్టర్ శివ దుబిశెట్టి, యశోద ఆసుపత్రి ప్రతినిధి డాక్టర్ దశరథ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వైద్య సేవల నాణ్యత, అంతర్జాతీయ ప్రమాణాలు, మెడికల్ టూరిజం అవకాశాలపై తమ అభిప్రాయాలను సమావేశంలో వెల్లడించారు.

భారత్-బెలారస్ మధ్య సాంస్కృతిక సహకార ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబర్ 20(అక్షరం న్యూస్)

భారత్, బెలారస్ దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక ఒప్పందం కుదిరింది. ఇరు దేశాల మధ్య సంస్కృతి రంగంలో సహకార కార్యక్రమానికి సంబంధించిన ఒప్పందంపై ప్రతినిధులు సంతకాలు చేశారు. న్యూఢిల్లీలో భారత సాంస్కృతిక శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్, బెలారస్ సంస్కృతి శాఖ తొలి ఉపమంత్రి అలెక్సాండర్ సిడోరెంకా మధ్య జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో ఈ ఒప్పందం ఖరారైంది. ఈ ఒప్పందం ద్వారా రెండు దేశాల మధ్య సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలను విస్తరించనున్నారు. ముఖ్యంగా నాటకరంగం, మ్యూజియంలు, దృశ్యకళలు, సాంస్కృతిక ఉత్సవాలు తదితర రంగాల్లో పరస్పర సహకారానికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఇరు దేశాలకు ఉమ్మడి ఆసక్తి ఉన్న ఇతర సాంస్కృతిక అంశాల్లోనూ కలిసి పనిచేసేందుకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేయనుంది.సాంస్కృతిక రంగంలోని కళాకారులు, సంస్థలు పరస్పరం తమ అనుభవాలు, కళారూపాలు, సంప్రదాయాలను పంచుకునేలా సహకార కార్యక్రమాలు చేపట్టనున్నారు. నాటక ప్రదర్శనలు, కళా ప్రదర్శనలు, మ్యూజియంల నిర్వహణ, సాంస్కృతిక వేడుకల ద్వారా ఇరు దేశాల వారసత్వాన్ని పరస్పరం పరిచయం చేసుకునే అవకాశాలు పెరగనున్నాయి. ఈ మార్పిడి కార్యక్రమాలు కళాకారులు, సాంస్కృతిక సంస్థల మధ్య కొత్త సంబంధాలకు దోహదపడనున్నాయి.భారత సాంస్కృతిక శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేసే ముఖ్యమైన ముందడుగు. ప్రభుత్వాల మధ్య సహకారంతోపాటు ప్రజల మధ్య ప్రత్యక్ష సంబంధాలను పెంపొందించడమే దీని ప్రధాన లక్ష్యంగా పేర్కొంది. సంస్కృతి, కళలు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను విస్తరించేందుకు ఉపయోగపడతాయని అభిప్రాయపడింది. భారత్, బెలారస్ మధ్య కుదిరిన ఈ సహకార కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో మరిన్ని సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలకు అవకాశాలు ఏర్పడనున్నాయి. ఇరు దేశాల కళాకారులు, సాంస్కృతిక సంస్థలు పరస్పరం భాగస్వాములై తమ కళా సంపదను విస్తృతంగా పరిచయం చేసుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడనుంది. ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని పెంచడంతోపాటు రెండు దేశాల సాంస్కృతిక బంధాన్ని మరింత పటిష్ఠం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశం.

వైద్యులు మానవత్వం, సేవాభావానికి ప్రాధాన్యమివ్వాలి: రాష్ట్రపతి

మొదటిపేజీ తరువాయి

వైద్య వృత్తిలోకి అడుగుపెడుతున్న యువ వైద్యులు నైతిక విలువలను కచ్చితంగా పాటించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రోగులకు చికిత్స అందించే సమయంలో కరుణ, సున్నితత్వం, మానవత్వంతో వ్యవహరించాలని, మానవ సేవను వైద్య వృత్తిలో అత్యంత ముఖ్యమైన బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రి 12వ స్నాతకోత్సవంలో ఆమె ప్రసంగించారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్య విద్య పూర్తిచేసుకుని వృత్తిలోకి ప్రవేశిస్తున్న యువతకు రాష్ట్రపతి పలు సూచనలు చేశారు. వైద్యుల బాధ్యత కేవలం వ్యాధులకు చికిత్స అందించడంతోనే ముగియదని, రోగుల పట్ల మానవీయ దృక్పథం కలిగి ఉండటం కూడా అంతే ముఖ్యమని వివరించారు. వైద్య సేవల్లో నైతిక ప్రమాణాలను పాటిస్తూ, ప్రతి రోగి పట్ల గౌరవం, సానుభూతితో వ్యవహరించాలని సూచించారు. వైద్య వృత్తి ద్వారా సమాజానికి సేవ చేసే అవకాశాన్ని బాధ్యతగా స్వీకరించాలని యువ వైద్యులకు దిశానిర్దేశం చేశారు.భారత్ ఆరోగ్య రంగంలో సాధిస్తున్న పురోగతిని కూడా రాష్ట్రపతి ప్రస్తావించారు. వైద్య సేవల విస్తరణ, వైద్య విద్యలో అభివృద్ధి, ఆరోగ్య మౌలిక సదుపాయాల పెంపు వంటి రంగాల్లో దేశం గణనీయమైన ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఆసుపత్రులు, వైద్య విద్యాసంస్థల పాత్ర కీలకమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లడంలో కొత్తగా పట్టాలు పొందిన వైద్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారుఈ స్నాతకోత్సవంలో వివిధ విభాగాలకు చెందిన మొత్తం 324 మంది వైద్య విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో విద్యను పూర్తిచేసిన విద్యార్థులు పట్టాలు అందుకున్నారు. విద్యా రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి 58 బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ సంద

దాసారం గ్రామంలో ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

నేరేడుచర్ల, నవంబర్ 20: అక్షరం న్యూస్

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు దాసారం గ్రామంలో ఎంఎస్ఎఫ్ నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. నేరేడుచర్ల మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షతన మిడతపల్లి శ్రీను మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు ఇంజమూరు మల్లయ్య మాదిగ, ఎడవల్లి చంద్రయ్య మాదిగ, మాతంగి సతీష్ మాదిగ, నకిరేకంటి రామకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 34 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత సాధించిన ఎస్సీ వర్గీకరణ విజయాన్ని సామాజిక సమానత్వ సాధనకు ఉపయోగించుకోవాలని, కుల, మత, వర్గ, లింగ వివక్ష లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఉద్యమ విజయం వెనుక ఎంఎస్ఎఫ్ విద్యార్థుల శక్తి కీలకంగా ఉందన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా పేర్ల సంపత్, ఉపాధ్యక్షుడిగా నకిరేకంటి యశ్వంత్, అధికార ప్రతినిధిగా రావిశెట్టి మనోజ్, కార్యదర్శిగా తయారయ్య రాజేష్, కోశాధికారిగా పేర్ల కిరణ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా కోట కిరణ్, సహాయ కార్యదర్శిగా పేర్ల రాజేష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కోట చందు, కోట గోవర్ధన్, కోట యశ్వంత్, కోట విజయ్, నకిరేకంటి వరుణ్, నాగెళ్ల నవీన్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

సూర్యాపేట,నేరేడుచర్ల, నవంబర్ 20: అక్షరం న్యూస్

నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణను మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. తొలివిడతగా 6వ వార్డులో 18 నుంచి 59 ఏళ్ల వయస్సు గల అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే పథకం లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, 6వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు..

సోషల్ మీడి యా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి

- ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీ టీం అవగాహన కార్యక్రమం

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 20/అక్షరం న్యూస్:

విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యత, క్రమ శిక్షణ, వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని షీ టీం సభ్యులు సూచించారు. ఈవ్ టీజింగ్, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా దుర్వినియోగం, మైనర్ల వాహనాల వి నియోగం వల్ల ఎదురయ్యే ప్రమాదాలు, అనర్థాలపైఎల్లా రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారంవిద్యా ర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సం దర్భంగా షీ టీం సభ్యులు శ్రీశైలం, మంజుల విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు, బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వేధింపులకు పాల్పడటం వం టి చర్యలు చట్టరీత్యా నేరమని వివరించారు. ఈవ్ టీ జింగ్ వల్ల బాధితులు మానసికంగా ఇబ్బందులకు గుర వుతారని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపర మైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందనిహెచ్చరిం చారు. ప్రతి విద్యార్థి మహిళలను గౌరవిస్తూ, సమాజం లో మంచి నడవడికతో మెలగాలని సూచించారు.

మొబైల్ ఫోన్, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు అవసరం.

ప్రస్తుత ఆధునిక కాలంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడి యా విద్యార్థుల జీవితంలో భాగంగా మారాయని,అయి తే వాటిని సరైన పద్ధతిలో ఉపయోగించకపోతే అనేక స మస్యలు ఎదురవుతాయని తెలిపారు.సోషల్ మీడియా లో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడం, వ్యక్తిగత ఫొటోలు, వివరాలను ఇతరులతోపంచుకోవ డం, అసత్య ప్రచారాలు, అసభ్యకరమైన పోస్టులు చే యడం వంటి చర్యల వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని వివరించారు. సోషల్ మీ డియాను విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, విద్యాప రమైన అవసరాలకు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు.

మైనర్లు వాహనాలు నడపడం ప్రమాదకరం.

మైనర్ విద్యార్థులు వాహనాలు నడపడం పట్ల ప్రత్యేకం గా అప్రమత్తంగా ఉండాలని షీ టీం సభ్యులు సూచించా రు. మైనారిటీ తీరకముందే వాహనాలు నడపడం,హెల్మె ట్ లేకుండా నిర్లక్ష్యంగా ప్రయాణించడం వల్ల ప్రాణాపా యానికి దారితీసే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశంఉం దని హెచ్చరించారు. చట్టబద్ధమైన వయస్సు వచ్చే వర కు వాహనాలు నడపకూడదని, వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాల ని అవగాహన కల్పించారు.విద్యార్థులు చిన్న వయస్సు లోనే మంచి అలవాట్లు అలవరచుకొని, చెడు వ్యసనాల కు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెరగడంతో పాటు స మాజం పట్ల బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం ఏ ర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షీ టీం స భ్యులు శ్రీశైలం, మంజుల, కళాశాల అధ్యాపక, అధ్యాప కేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



డిసెంబర్ 29న 'ప్రజా గర్జన - ఛలో హైదరాబాద్

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి

సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కెచ్చెల రంగారెడ్డి పిలుపు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /నవంబర్ 20 /అక్షరం న్యూస్:

నవంబర్ 20 డిసెంబర్ 29న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'ప్రజా గర్జన -- ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కెచ్చెల రంగారెడ్డి పిలుపునిచ్చారు.రాచన్నగూడెం గ్రామంలో గురువారం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.మోదీ, అమిత్ షాల నాయకత్వంలోని బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రాథమిక పౌర, ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. ఓటు చోరీ, సంపద చోరీ, పార్లమెంట్ చోరీ, జిందగీ చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. దేశభక్తి, దైవభక్తి ముసుగులో ప్రజావ్యతిరేక, దేశద్రోహ విధానాలను అమలు చేస్తోందని మండిపడ్డారు.దేశంలోని కీలక వనరులు, ఖనిజ సంపద, ప్రభుత్వ ఆస్తులు, పరిశ్రమలను ఆదానీ, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెడుతోందని విమర్శించారు. ఎల్ఐసీ, బ్యాంకింగ్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ దేశ, విదేశీ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను అప్పగిస్తోందన్నారు. కోట్లాది మంది పౌరుల ఓట్లను తొలగించి, మరోవైపు చొరబాటుదారుల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. ప్రజలు శతాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న ప్రాథమిక హక్కులు, కార్మిక, కర్షక హక్కులతో పాటు దళితులు, ఆదివాసీలు, పేదల హక్కులను హరిస్తోందన్నారు. ప్రజలకు మాట్లాడే, ప్రశ్నించే హక్కు లేకుండా నిర్బంధ విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు, అణచివేత విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామికవాదులు, పౌర సమాజం పెద్ద ఎత్తున నిరసనకు సిద్ధం కావాలని కోరారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, అయితే కొన్ని పథకాలను అరకొరగా అమలు చేసి మిగిలిన హామీలను విస్మరించిందని కెచ్చెల రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం విమర్శించారు. పాలనలో కాలం గడుస్తున్నా హామీల అమలులో మాత్రం నిర్లక్ష్యం కొనసాగుతోందన్నారు. ప్రభుత్వం తక్షణమే కింది డిమాండ్లను అమలు చేయాలని వారు కోరారు. – పెండింగ్‌లో ఉన్న పెన్షన్లను పెంచి అమలు చేయాలి. – కార్మికులకు ప్రకటించిన చేయూత పథకాన్ని అమలు చేయాలి. – పెండింగ్ ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలి. – ఉపాధి హామీ పథకాన్ని 250 రోజులకు పొడిగించి, రోజువారీ వేతనం రూ.700 చెల్లించాలి. – పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. – కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.42 వేలు చెల్లించాలి. – ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి. – వ్యవసాయ కార్మికులకు చేయూత పథకాన్ని వర్తింపజేయాలి. – పేద రైతులు, కౌలు రైతులకు కూడా చేయూత పథకాన్ని అమలు చేయాలి. – మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్న హామీని నెరవేర్చాలి. – ఆటో కార్మికులకు, వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలి. – ప్రజలకు ఇచ్చిన అన్ని ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి.ఈ డిమాండ్ల సాధన కోసం సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 29న హైదరాబాద్‌లో భారీ ప్రదర్శన, బహిరంగ సభతో 'ప్రజా గర్జన -- ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, యువత, ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



రాష్ట్రవ్యాప్తంగా కరువు సహాయక చర్యలు చేపట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా కరువు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలకే పరిమితం కాకుండా తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. గ్రామాల్లో మంచినీరు, పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు, కెచ్చెల కల్పన, అమర్లపూడి రాము, నూపా భాస్కర్, గోకినేపల్లి ప్రభాకర్, జాటోత్ కృష్ణ, మధుసూదన్ రెడ్డి, ఈసం శంకర్, మాచర్ల సత్యం, పోతుగంటి లక్ష్మణ్, కల్లూరి కిషోర్, రాచన్నగూడెం సర్పంచ్ మడకం విజయ, ఉప సర్పంచ్ వగ్గెల వెంకటేష్, నకిరికంటి నాగేశ్వరరావు, పద్దం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ జీవిత బీమా పథకం

- వయోవృద్ధులకు కూడా త్వరలో పెన్షన్.
- త్వరలో ఎనిమిదిన్నర కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్.
-- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా/ సుల్తానాబాద్/నవంబరు 29/ అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్థానిక నేతలతో కలిసి బీమా పోస్టర్లను, ఆవిష్కరించి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పట్టణంలోని 10 వ వార్డులో ఇందిరమ్మ గృహాన్ని లబ్ధిదారుల ఆహ్వానం మేరకు నూతన గృహాన్ని ఆవిష్కరించడం తో పాటు ప్రభుత్వ కళాశాల మైదానంలో కోకో క్రీడల పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ బీమా పథకం వర్తిస్తుందని, తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపు తో ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించాలనే సంకల్పంతో ఇందిరమ్మ బీమా పథకాన్ని బుధవారం సిద్దిపేటలో ప్రారంభించారని,ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని, ఇంటి పెద్ద దురదృష్టవశాత్తు మృతి చెందితే ఈ బీమా వర్తిస్తుందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ప్రజా సంక్షేమం కోసం ఆదనంగా పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఎలాంటి పథకాలను అమలు చేయలేదని విమర్శించారు.మరో నాలుగైదు రోజులలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రూ.8.30 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు భూమి పూజ చేయనున్నట్లు వివరించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్లు బిరుదు రాధాకృష్ణ, నూగిల్ల మల్లయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్లు టి రమేష్, వెంకటేష్, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు - క్రీడల్లో రాణించే విద్యార్థులను ప్రోత్సహిస్తాం
- ఘనంగా ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్.జీ.ఎఫ్ కబడ్డీ, ఖోఖో పోటీలు.

పెద్దపల్లి జిల్లా/.సుల్తానాబాద్/ నవంబర్ 20/ అక్షరం న్యూస్.



క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపైనా ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్-14 బాలబాలికల ఎస్‌జీఎఫ్ కబడ్డీ, ఖోఖో పోటీలను ఎమ్మెల్యే విజయరమణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు మానసిక వికాసానికి, క్రమశిక్షణకు, పట్టుదలకు దోహదపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి తగిన అవకాశాలు, ప్రోత్సాహం కల్పిస్తే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లుగా నిలుస్తోందని, ఇక్కడ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుల అభ్యున్నతికి విశేష కృషి చేస్తూ, పోటీల నిర్వహణకు సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, కరీంనగర్ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బన్సీలాల్, పేట అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, తుల శోభారాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి రమేష్, పేట రాష్ట్ర బాధ్యులు కొమురోజు శ్రీనివాస్, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, చింతల రాజు, కుమార్ కిషోర్, అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు గెల్లు మధుకర్, పీడీలు రవి, ప్రసాద్, శ్రీనివాస్, వెంకటేష్, ప్రణయ్, విష్ణు, రేణుక, ఖాజాబీ, సరస్వతి, శ్రీలక్ష్మి, సంపత్, కల్వల వెంకటేష్, అజ్జు, సత్యం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ యువకుడు తెల్లం శరత్ మృతి ఘటనపై సమగ్ర విచారణ జరపాలి!

జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /నవంబర్ 20/

అక్షరం న్యూస్:

ములకలపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సంఘం జిల్లా అధ్యక్షులు గౌరీ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ ఆదివాసీ యువకుడు తెల్లం శరత్ మృతి చెందిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి, ఆందోళనకు గురిచేసిందని ఆయన అన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు పరిస్థితులు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా సమగ్ర విచారించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు భద్రాచలం ఏజెన్సీ ఆదివాసీల ప్రాంతం. ఇక్కడే ఆదివాసీ యువకులకు భద్రత లేకపోతే సామాన్య ఆదివాసీల పరిస్థితి ఇంటిని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను పోలీస్ శాఖను ప్రశ్నించారు.ఆదివాసీ యువకుడి మృతి వెనుక ఏమైనా ఉన్న వాస్తవాలు వెలుగులోకి రావాలని అన్నారు. బాధ్యులెవరైనా సరే, వారి స్థాయి, పలుకుబడితో సంబంధం లేకుండా చట్టం ముందు నిలబెట్టాలి ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా పోలీసులు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రశ్నించారు.ఈ ఘటనలో వాస్తవాలను దాచిపెట్టే ప్రయత్నం జరిగినా, బాధ్యులను రక్షించే



ప్రయత్నం జరిగినా ప్రజాస్వామ్యబద్ధంగా, చట్టపరిధిలో మా నిరసనను కొనసాగిస్తాం. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు, వాస్తవ దోషులకు చట్టప్రకారం శిక్ష పడే వరకు మా పోరాటం ఆగదు అని గుర్తు చేశారు. ఆదివాసీ ప్రాణాలకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత కాదా దిశగా ఎక్కడ కనబడడం లేదని విమర్శించారు.

ఆదివాసీలకు న్యాయం చేయాల్సిన బాధ్యత పాలకులకు ఉందా లేదా గుర్తు చేశారు.

తెల్లం శరత్ కుటుంబానికి న్యాయం జరగాలి. ఈ ఘటనపై నిజాలు వెలుగులోకి రావాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలి హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ షెడ్యూల్ సున్నం గంగా, సోయం జోగారావు, మడివి రమేష్, సోడెం ప్రసాద్, కుంజ శ్రీను, కుంజా రామ్మూర్తి, పోడియం వెంకటేశ్వర్లు, రాఘవయ్య, ఇంకా తదితరులు పాల్గొన్నారు

మహిళా కార్మికురాలిపై దాడి అమానుషం రాపోలు నవీన్ కుమార్

సూర్యాపేట,నేరేడుచర్ల, నవంబర్ 20: అక్షరం న్యూస్

మహిళా మున్సిపల్ కార్మికురాలిపై దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాపోలు నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. నేరేడుచర్లలో మున్సిపల్ కార్మికులతో కలిసి బీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన తెలిపారు. కార్మికులకు గౌరవం, భద్రత కల్పించాలని, బాధితురాలికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు యడవెల్లి అరుణ్ కుమార్, మిడతపల్లి శ్రీనివాస్, తకెళ్ల నాగార్జున, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



రైతులకు న్యాయమైన ధర చెల్లించాలి

మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్పందన

సూర్యాపేట,నేరేడుచర్ల, నవంబర్ 20: అక్షరం న్యూస్

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం చైర్పర్సన్ స్పందన ఆధ్వర్యంలో రైస్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. రైతులకు న్యాయమైన ధర చెల్లించాలని, సకాలంలో నగదు అందించాలని, పారదర్శకంగా తూకం వేయాలని సూచించారు. రైతులతో మర్యాదగా వ్యవహరిస్తూ మార్కెట్ నిబంధనలు, లైసెన్స్ షరతులు పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో రైస్ మిల్లుల యజమానులు, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ నవంబర్ 20 /అక్షరం న్యూస్:

ములకలపల్లి, మండలంలోని సూరంపాలెం గ్రామంలో శుక్రవారం జరిగిన ఓ నిశ్చితార్థ వేడుకలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని సందడి చేశారు. గ్రామానికి చెందిన అనుముల సత్యనారాయణ కుమారుడు నవీన్‌కు, ఎస్సై నవితకు నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వధూవరులకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం టీజీబీడీసీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి, అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, మాజీ సర్పంచి కారం సుధీర్, ఎస్సై బాలకృష్ణ, నాయకులు పర్స వెంకట్, నాగళ్ల వెంకటేశ్వరరావు, నల్లమోతు జగదీష్ తదితరులు హాజరై కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



రైతుబీమా ముగింపు కోసం ... ఇందిరమ్మ బీమా.. పథకం పై స్పష్టత లేదని ఆరోపణ

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -20(అక్షరం న్యూస్)



గత కెసిఆర్ ప్రభుత్వం లో రైతు కుటుంబాలను ఆదుకుంటున్న రైతు బీమా పథకంపై దేశవ్యాప్తంగా ప్రశంస లొచ్చాయిఅని . ఇలాంటి పథకాన్ని నీరుగార్చి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పేరుతో మాటల గారడీ చేస్తుంది అని ముస్తాబాద్ మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు విమర్శించారు.పథకం అమలుకు సంబంధించి బీమా కంపెనీతో ఒప్పందం జరిగిందా? ఒకవేళ పథకం అమల్లోకి వచ్చేనాటికి మరణించిన వారికి పరిహారం చెల్లిస్తరా? లేదా? మరణిస్తే ఎన్ని రోజుల్లో పరిహారం అందజేస్తారు? స్పష్టత లేదన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతు బీమా, నేతన్న బీమా, గీత కార్మికుల బీమా వంటి పథకాల ద్వారా ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించిందని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం రైతు బీమా ప్రీమియం చెల్లింపులు చేయడం లేదని, నేతన్న బీమా పథకం కూడా కొనసాగడం లేదని వారు ఆరోపించారు.రైతుబీమా పథకంలో కుటుంబంలోని ఎంతమంది పేరుపై భూమి ఉంటే అంతమందికీ బీమా వర్తించేది. కానీ, ఇప్పుడు ఇందిరమ్మ కుటుంబ బీమాలో కుటుంబంలో ఒక్కరికి మాత్రమే వర్తిస్తుందనే అంశంలోనూ స్పష్టతలేదని విమర్శించారు

చొప్పదండి పట్టణం లో స్మార్ట్ రేషన్ కార్డులు ఎప్పుడు పంపిణీ చేస్తారు

- మరి చొప్పదండి పట్టణంలో పంపిణీ చేసేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు రాలేదా
- లేక స్మార్ట్ రేషన్ కార్డులు పంచేందుకు చొప్పదండి పట్టణం లో నాయకులు లేరా
- మండలంలో అసలు చొప్పదండి స్మార్ట్ రేషన్ కార్డులు ఎవరు పంపిణీ చేయాలి

చొప్పదండి /కరీంనగర్, నవంబర్ 20

(అక్షరం న్యూస్)



చొప్పదండి పట్టణం లో స్మార్ట్ రేషన్ కార్డులు ఎప్పుడు పంపిణీ చేస్తారని, మరి చొప్పదండి పట్టణంలో పంపిణీ చేసేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు రాలేదా , లేక స్మార్ట్ రేషన్ కార్డులు పంచేందుకు చొప్పదండి పట్టణం లో నాయకులు లేరా, మండలంలో అసలు చొప్పదండి స్మార్ట్ రేషన్ కార్డులు ఎవరు పంపిణీ చేయాలి అని బీఆర్ఎస్ మాజీ చొప్పదండి పట్టణ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి అన్నారు. చొప్పదండి మండలములోని అన్ని గ్రామాలకు స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ చేయటం మంచిదే కానీ, అసలు ఈ కార్యక్రమం ఎవరు చేయాలి అలాగే.చొప్పదండి టౌన్ లో ఎప్పుడు ఇస్తారు. రేషన్ కు సంబంధించిన స్మార్ట్ కార్డు ఎప్పుడు చొప్పదండి లొ ఇస్తారు.లేక ఇప్పుడు ఎలక్షన్ లేవు ఇప్పుడు ఇచ్చే సూచనలో లేదా లోక రాజేశ్వర్ రెడ్డి అన్నారు.

చందాలతో చెక్‌డ్యామ్ మరమ్మతులు!





ఏడాది గడిచినా స్పందించని పాలకులు, అధికారులు సాగునీటి కోసం రైతులే కూలీలుగా మారిన దుస్థితి లక్షల రూపాయలు పోగుచేసి యంత్రాలతో పనులు ప్రభుత్వ నిర్లక్ష్యంపై రైతుల తీవ్ర ఆగ్రహం!

ఓదెల, నవంబర్ 20(అక్షరం న్యూస్)

రైతుల కష్టాలు పాలకులకు కనిపించడం లేదా? సాగునీటి కోసం అన్నదాతలు పడుతున్న ఆవేదన అధికారుల చెవికి చేరడం లేదా? ఏడాది కాలంగా చెక్‌డ్యామ్ ధ్వంసమై నీరు నిల్వ ఉండక పంటలు ఎండిపోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. చివరకు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూసి విసిగిపోయిన రైతులే చందాలు వేసుకుని చెక్‌డ్యామ్ మరమ్మతులకు నడుం బిగించారు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా గుంపుల మానేరు వాగులో ఈ దుస్థితి కనిపిస్తోంది.గత ఏడాది నవంబరు 21న గుర్తుతెలియని వ్యక్తులు గుంపుల చెక్‌డ్యామ్‌ను ధ్వంసం చేశారు. దీంతో ఓదెల, జమ్మికుంట, కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట, కిష్టంపేట తదితర గ్రామాల రైతులకు సాగునీటి కష్టాలు మొదలయ్యాయి. చెక్‌డ్యామ్ దెబ్బతినడంతో మానేరు వాగులో ప్రవహించే నీరు నిల్వ ఉండకుండా వృథాగా పోతోంది. ఫలితంగా వందలాది ఎకరాల సాగుపై ప్రభావం పడుతోంది. అయినా సంబంధిత శాఖ అధికారులు కనీస మరమ్మతులు చేపట్టకపోవడం రైతుల్లో తీవ్ర అసహనానికి కారణమైంది.

ప్రభుత్వం చేయాల్సిన పనిని రైతులే చేస్తున్నారు!

ఏడాది గడుస్తున్నా చెక్‌డ్యామ్ మరమ్మతులకు నిధులు మంజూరు చేయని పాలకుల తీరుపై రైతులు మండిపడుతున్నారు. ఎన్నిసార్లు విన్నవించినా స్పందన లేకపోవడంతో ఇక ప్రభుత్వంపై ఆశలు వదులుకున్నారు. సాగునీరు ఉంటేనే పంటలు పండుతాయని, చుక్క నీరు కూడా వృథా కాకుండా నిల్వ చేసుకోవాలనే ఉద్దేశంతో రైతులే ఏకమయ్యారు. లక్షలాది రూపాయలు చందాల రూపంలో పోగుచేసి యంత్రాలను రంగంలోకి దించి మరమ్మతు పనులు చేపట్టారు. ప్రస్తుతం చెక్‌డ్యామ్ వద్ద పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

అన్నదాతలే దిక్కయ్యారు.. పాలకులు ఏం చేస్తున్నారు?

ఒకవైపు రైతుల ఆదాయం పెంచుతామని, సాగునీటి సమస్యలు పరిష్కరిస్తామని ప్రకటనలు చేసే పాలకులు క్షేత్రస్థాయిలో రైతుల కష్టాలను ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ పరిధిలో చేపట్టాల్సిన పనులకు రైతులు సొంత డబ్బులు వెచ్చించాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్నినో ప్రభావంతో వర్షాలు, నీటి లభ్యతపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో మానేరు నీటిని నిల్వ చేసుకోవడం అత్యవసరమని చెబుతున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించాలి!

రైతుల చందాలతో తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టడం అభినందనీయమే అయినా, చెక్‌డ్యామ్‌కు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని రైతులు స్పష్టం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అన్నదాతలే చందాలు వేసుకుని సాగునీటి కోసం పోరాడాల్సిన దుస్థితి రావడం పాలకుల పనితీరుకు అద్దం పడుతోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచులు

ఖమ్మం/తల్లాడ నవంబర్ 20 (అక్షరం న్యూస్)





తల్లాడ మండల పరిధిలోని నూతనకల్, లక్ష్మంపురం పంచాయతీల్లో "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా"పథకాన్ని గ్రామ సర్పంచులు శ్రీమతి తెళ్ళపుట్ట శ్రీదేవి,ఇనపనూరి అచ్చమ్మ వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ ఓబుల సీతారాంరెడ్డి, పంచాయతి కార్యదర్సులు రాజ్యలక్ష్మి, రాంబాబు,పాలకవర్గ సభ్యులు మరియు గ్రామస్థాయి అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

‘ఇందిరమ్మ బీమా’ తొలిరోజే 91 మంది పేర్ల నమోదు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /మరకతపల్లి /నవంబర్ 20/ అక్షరం న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ‘ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా’ పథకాన్ని పొగళ్లపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచి మడకం రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పర్యవేక్షించగా, తొలిరోజే 91 మందికి పైగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వానికి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు సర్పంచి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచి రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి అనూష, వార్డు సభ్యులు సూరం వజ్రం, నాయకులు శ్రీనివాసరావు, పాలకుర్తి రవి, సుమిత్, పాయం వెల్కమ్ రాము, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి విశేష స్పందన

ములకలపల్లి గ్రామ పంచాయతీల్లో ప్రారంభం

ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా భద్రత- అదనపు కలెక్టర్ విద్యాచందన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /నవంబర్ 20/ అక్షరం న్యూస్:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం’ ములకలపల్లి మండలంలోని ఆరు గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. సీతారాంపురం, పూసుగూడెం, వి.కె. రామవరం, ములకలపల్లి, తాళ్లపాయ్, పొగళ్లపల్లి పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, తొలిరోజే ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.సీతారాంపురం గ్రామ పంచాయతీలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి (డీఆర్‌డీఓ) ఎం. విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారిణి (డీపీఓ) అనూష, మండల ప్రత్యేక అధికారి ఎం. రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు గల వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. పథకంలో నమోదైన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. కుటుంబంలో ఒకరు సభ్యులుగా చేరి, మిగతా కుటుంబ సభ్యులను నామినీలుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక భద్రత పొందాలని పిలుపునిచ్చారు.

అధికారుల పర్యవేక్షణ.. 339 కుటుంబాల నమోదు:

మండలంలోని ఆయా గ్రామాల్లో జరిగిన నమోదు ప్రక్రియను అధికారులు పర్యవేక్షించారు. వి.కె. రామవరం, ములకలపల్లి గ్రామాల్లో ఎంపీడీఓ ఎస్.వి. సత్యనారాయణ, సీతారాంపురం, పూసుగూడెం గ్రామాల్లో ఎంపీఓ పి. రమేష్ బాబు, తాళ్లపాయ్‌లో ఎంపీడీఓ కార్యాలయ పర్యవేక్షకులు నమోదు తీరును పరిశీలించారు.తొలిరోజు మొత్తం 339 కుటుంబాలు ఈ పథకంలో నమోదు చేసుకున్నాయి. గ్రామాల వారీగా నమోదైన కుటుంబాల వివరాలు ఇలా ఉన్నాయి పొగళ్లపల్లి 81, పూసుగూడెం 68, ములకలపల్లి 63, వి.కె. రామవరం 55, తాళ్లపాయ్ 44, సీతారాంపురం 28,ఈ కార్యక్రమంలో



సీతారాంపురం సర్పంచ్ కుంజా రవి, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా భరోసా అందించాలి.

కళ్యాణి గ్రామంలో పథకం అమలును పరిశీలించిన ఆర్‌డీఓ: రొడ్డ ప్రభాకర్.

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 20/అక్షరం న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కు టుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతికు టుంబానికి ఆర్థిక భరోసా కల్పించేలా అధికారులు సమ న్వయంతో పనిచేయాలని ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి రొడ్డ ప్రభాకర్ సూచించారు.ఎల్లారెడ్డి మండలం లోని కళ్యాణి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మకుటుం బ జీవిత బీమా పథకం కార్యక్రమంలో ఆయన పాల్గొని పథకం అమలు తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఆర్‌డీఓ రొడ్డ ప్రభాకర్ గ్రామ ప్రజ లు,లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు.పథకానికి సం బంధించిన వివరాలు, వారి అవసరాలు,ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకం కుటుంబాలకు అందించే ఆర్థిక భరోసా దాని ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు.కుటుంబం లో సంపాదించే వ్యక్తికి అనుకోని ప్రమాదం లేదామరణం సంభవించిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థికంగా ఇ బ్బందులు ఎదుర్కోకుండా బీమా పథకం ద్వారా భరోసా కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరిం చారు.ఈ నేపథ్యంలో పథకానికి సంబంధించినవివరాల పై గ్రామ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలనిసూ చించారు.అర్హులైన కుటుంబాల వివరాలను క్షుణ్ణంగా ప రిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధి త ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించా రు. పథకం అమలులో పారదర్శకత పాటిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ప్రయోజనాలు సకాలంలో అందే లా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఎ లాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు,క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమపథకా లు అర్హులైన ప్రజలకు చేరినప్పుడే వాటి లక్ష్యం నెరవేరు తుందని పేర్కొంటూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహనకల్పించా ల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ తాహెరా బేగం, ఏపీఓ, ఎంపీ ఓ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబా బా, గ్రామ సర్పంచ్ సుడా నవ్య, తదితరులుసంబంధిత శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, ల బ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





తల్లాడ మండలంలో ఘనంగా ప్రారంభమైన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

ఖమ్మం/తల్లాడ నవంబర్ 20 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం మల్లారం, తల్లాడ గ్రామ పంచాయతీలో నందు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లబ్ధిదారుల ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ఘనంగాశుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పంచాయతీ అధికారి, ఖమ్మం జి. వినోద్ కుమార్ సర్పంచ్లు కటిక కిరణ్ కుమార్ ,పెరిక నాగేశ్వరరావు, తో కలిసి ఆన్ లైన్ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఈ బీమా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు భరోసా లభిస్తుందని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పథకం అమలు తీరు, ప్రయోజనాలను క్షుణ్ణంగా వివరించారు.అనంతరం డిపిఓ తల్లాడ గ్రామ పంచాయతీ, పినపాక గ్రామ పంచాయతీల ను సందర్శించి పలు సూచనలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్ రాజు , ఏపీఓ హరి క్రిష్ణ,పంచాయతీ కార్యదర్శులు సిద్దిక్ మియా ,ప్రసాద్, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, జివిఆర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పేద కుటుంబాలకు ఇందిరమ్మ బీమా కొండంత అండ.

మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దార్శనికతతోనే ఈ బృహత్తర పథకం.

పైసా ప్రీమియం లేకుండానే రూ. 5 లక్షల జీవిత బీమా ధీమా.

ఇల్లెందులపాడులో నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్‌పర్సన్ సుజాత.

ఖమ్మం /మధిర / నవంబర్ 20 / అక్షరం న్యూస్

:-నిరుపేద,మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భద్రతకు పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని తీసుకొచ్చిందని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత పిలుపునిచ్చారు.శుక్రవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు వార్డులో పథకం నమోదు ప్రక్రియను ఆమె లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ,మధిర నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పరితపించే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ, దార్శనికతతోనే ఈ బృహత్తర పథకం కార్యరూపం దాల్చిందని కొనియాడారు.ఇంట్లో దీపం వెలుగుతున్నంత సేపే సందడి ఉంటుందని, కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆ ఇంటికి కొండంత అండ అని తెలిపారు.ఆ పెద్దదిక్కుకు అనుకోని ఆపద వస్తే కుటుంబం రోడ్డున పడకూడదని, పిల్లల చదువులు ఆగకూడదన్న ఉన్నత ఆశయంతో భట్టి విక్రమార్క ఈ పథకానికి రూపకల్పన చేశారని ప్రశంసించారు.



ఒక్క పైసా భారం లేకుండానే జీవితకాల భద్రత.

లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేకుండా.ఆ పూర్తి ఆర్థిక భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పిస్తోందని సుజాత స్పష్టం చేశారు.ప్రజలు కేవలం పది నిమిషాల సమయం కేటాయిస్తే కుటుంబానికి కొండంత భరోసా లభించే ఈ సువర్ణావకాశాన్ని ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. డిప్యూటీ సీఎం ఆశయాలకు అనుగుణంగా మధిరలో 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న అర్హులందరూ పేర్లు నమోదు చేసుకోవాలని ఏ ఒక్క కుటుంబం కూడా ఈ పథకానికి దూరం కాకూడదని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఉదయ్ కుమార్,కౌన్సిలర్లు యన్నం కోటేశ్వరావు, బానోతు రమణ నాయక్,శ్రీపాల శెట్టి వెంకటరావు,నగరికంటి రాజేశ్వరి, బోడపూడి రేవతి,బొల్లెద్దు విజయ్ కుమారి, షేక్ రసీదున్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, జిల్లా నాయకులు మిరియాల వెంకటరమణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబాన్ని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఆదుకుంటుంది

జ్యోతి నగర్ ఎన్ టి వి సి నవంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబాన్ని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఆదుకుంటుందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. జవహర్ నగర్ , 54 వ డివిజన్, లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కు సంబందించి వివరాల నమోదు ప్రక్రియను స్థానిక కార్పొరేటర్ ముస్తాఫా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కింద రూ 5.00 లక్షల బీమా రక్షణ ఉంటుందని అన్నారు. బీమా రక్షణ పొందడానికి వ్యక్తులు ప్రీమియం చెల్లించవలసిన అవసరం లేదని , ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందని అన్నారు. రేషన్ కార్డు , ఆధార్ కార్డు , బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీ వివరాలు, మొబైల్ నంబర్ ఇస్తే నగర పాలక సంస్థ సిబ్బంది ఆన్ లైన్ లో నమోదు చేస్తారని అన్నారు. పద్దెనిమిది నుండి యాభయ్ తొమ్మిది లోపు వయస్సు ఉన్న స్త్రీ , పురుషులెవరైనా బీమాకు అర్హులేనని అన్నారు. నామినీ గా ఒకరి కంటే ఎక్కువ మంది కుటుంబ సభ్యులను కూడా నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఈ పథకంపై ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించేలా విస్తృత ప్రచారం చేపడుతున్నామని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నమోదు చేసుకుని ఈ బీమా పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గట్ల రమేష్ ,నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతి స్వరూప్ , తహశీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షా దివస్ సభకు రామగుండం నుంచి భారీగా గులాబీ దండు

అలుగునూరు సభను విజయవంతం చేయాలి.. బాల్క సుమన్, కోరుకంటి చందర్ పిలుపు

జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా నవంబర్ 29న కరీంనగర్ అలుగునూరు చౌరస్తా సమీపంలో నిర్వహించనున్న దీక్షా దివస్ స్ఫూర్తి మహాసభకు రామగుండం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని మాజీ ఎంపీ బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు.శుక్రవారం ఎన్టీపీసీ సమీపంలోని కాశిపల్లి శ్రీమయి లగ్జరీ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన పోరాటం, త్యాగాన్ని ప్రజలకు మరోసారి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరోసారి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదని బాల్క సుమన్ విమర్శించారు. సింగరేణి సంస్థను కాపాడుకోవడంతో పాటు గతంలో నిర్మించిన ప్రాజెక్టులను పరిరక్షించుకోవాలని అన్నారు. అక్టోబర్ 14న కేటీఆర్ పాల్గొన్న సింగరేణి కార్మిక గర్జన సభకు కార్మికులు భారీగా తరలిరావడం, ఆ సభ ప్రభావంతోనే రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు లాభాల్లో 34 శాతం వాటా ప్రకటించిందని పేర్కొన్నారు. సింగరేణిలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై కూడా బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. 2009 నవంబర్ 29న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమ చరిత్రలో కీలక ఘట్టమని అన్నారు. ఆయన అరెస్టు, ఖమ్మం జైలుకు తరలింపు, అనంతరం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందిన పరిణామాలు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేశాయని గుర్తుచేశారు. విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజల పోరాటంతో కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తామని ప్రకటించిందని, అనంతరం 2014 జూన్ 2న ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని వివరించారు. కోరుకంటి చందర్ మాట్లాడుతూ.. తెలంగాణ వస్తేనే కేసీఆర్ బతుకుతాడు, లేదంటే ప్రాణాలు విడుస్తాడనే సంకల్పంతో ఆయన చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రాష్ట్ర సాధన ఉద్యమానికి కీలక మలుపుగా నిలిచిందన్నారు. కేసీఆర్ పోరాట



ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియకు మార్గం సుగమమైందని పేర్కొన్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న దీక్షా దివస్ స్ఫూర్తి మహాసభకు రామగుండం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, సింగరేణి కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక్ హరి, ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్, మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, నాయకులు బొడ్డు రవీందర్, తోకల రమేష్, జె.వి. రాజు, పర్లపల్లి రవి, ఈదునూరి శ్రీకాంత్, గోలి రమణారెడ్డి, నూతి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -20(అక్షరం న్యూస్)



ఈనెల 23వ తేదీన కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో , జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా పాల్గొనే ప్రజాస్వామ్య పరిరక్షణ ర్యాలీ మహా పాదయాత్రను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి పిలుపు నిచ్చారు . దేశంలో ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను చెప్పి కొట్టి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అందరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి మద్దతుగా రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.రానున్న రోజుల్లో దేశాన్ని ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలకు కాపాడుకోవాల్సిన బాధ్యత అని,కాబట్టి 23న జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ హాజరయ్యే మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు..సర్' పేరిట రాజ్యాంగ సంస్థలపై ఇండీ కూటమి పేరుతో విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం చేస్తున్న నేపథ్యంలో ప్రజలకు వాస్తవాలు వివరించేందుకు "ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం -- అరాచకత్వాన్ని పాతరేద్దాం" పేరిట కరీంనగర్ లో నిర్వహించే మహా పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపు నిచ్చారు

సమర్థవంతమైన దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాల సమర్పణతో ఈ ఏడాది 103 కేసుల్లో 172 మందికి జైలు శిక్ష...

13 లక్షల 67 వేల రూపాయల జరిమానా విధించిన న్యాయస్థానం ..

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 20 (అక్షరం న్యూస్)



తప్పు చేసిన నేరస్తులు చట్టం నుంచి తప్పించుకోకుండా ప్రతి కేసులో సమర్థవంతమైన దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాల సమర్పణ, సాక్షుల హాజరు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ....ఈ ఏడాది లో 103 కేసుల్లో 172 మందికి జైలు శిక్ష తో పాటు 13 లక్షల 67 వేల 150 రూపాయల జరిమానా ను న్యాయస్థానం విధించిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. కేసుల విచారణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా కేసుల విచారణ వేగవంతం చేసి నేరస్తులకు శిక్షలు పడేలా పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, కేసు దర్యాప్తు అధికారి, సాక్షుల మధ్య సమన్వయం పెంపొందిస్తూ కేసుల విచారణను నిరంతరం పర్యవేక్షిస్తూ పటిష్టమైన సాక్ష్యాధారాలను న్యాయస్థానంలో సమర్థవంతంగా సమర్పించి, నేరం చేసిన నిందితులకు శిక్షలు పడేలా కృషి చేస్తూ.. తద్వారా నేరస్తులు చట్టం నుంచి తప్పించుకోకుండా చూడటంతో పాటు, బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు కోర్టు మానిటరింగ్ సిస్టం...దీని ద్వారా కేసుల విచారణ పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి కేసు ట్రయిల్ మొదలు సాక్షుల హాజరు నుంచి తుది తీర్పు వరకు ప్రతి దశను సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించడం. సమన్వయంతో పర్యవేక్షిస్తూ నిందితులకు శిక్షలు పడేలా పటిష్ట చర్యలు...చెపట్టినట్లు తెలిపారు. మొత్తంగా 1652 కేసుల్లో 3330 మందికి న్యాయస్థానం రూ,, 86,17,550 జరిమానా విధించారాని పేర్కొన్నారు. నాలుగు హత్య కేసుల్లో నలుగురికి జీవిత ఖైదు, 11 వేలు జరిమానా.. మూడు మానభంగం కేసుల్లో ఐదుగురికి జీవిత ఖైదు,2లక్షల 87 వేలు రూపాయలు జరిమానా.. ఒక మానభంగం కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష, మూడు వేలు జరిమానా ఒక గంజాయి కేసులో ఐదుగురికి 20 ఏళ్ల జైలు శిక్ష, జరిమానా. రెండు హత్యయత్నం కేసులో ఒక కేసులో 10 ఏళ్ల జైలు శిక్ష, 20 వేలు జరిమానా. మరో కేసులో 5 ఏళ్ల జైలు శిక్ష, 9 వేలు జరిమానా 2 పొక్సో కేసుల్లో ఒక కేసులో 7 ఏళ్ల జైలు శిక్ష, 50 వేలు జరిమానా. మరో కేసులో 5 ఏళ్ల జైలు, 50 వేలు జరిమానా. దొంగతనం, మోసాలు, కట్నం వేధింపులు, గంజాయి, పొక్సో తదితర 16 కేసుల్లో 45 మందికి మూడేళ్ళ జైలు శిక్ష, 6 లక్షల 78 వేల రూపాయల జరిమానా. ఐదు కేసుల్లో ఏడుగురికి రెండేళ్ల జైలు శిక్ష, 37 వేల రూపాయలు జరిమానా. 15 కేసుల్లో 26 మందికి ఏడాది పాటు జైలు శిక్ష, 54 వేల రూపాయలు జరిమానా..

సీతారామచంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన..

మల్లారం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్

ఖమ్మం తల్లాడ నవంబర్ 20 (అక్షరం న్యూస్)

మల్లవరం గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 40 లక్షలు మరియు కమిటీ వారి పది లక్షలతో 50 లక్షల రూపాయలతో గుడి పునర్నిర్మాణంలో భాగంగా శుక్రవారం బాలాలయం శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ ఉప సర్పంచ్ ధారావత్ యశోద పంచాయతీ వార్డు సభ్యులు కటికి గోపాలరావు పసుపులేటి కోటేశ్వరావు జొన బోయిన భాస్కరరావు మాజీ వార్డు సభ్యులు కటికి రాఘవరావు ఆలయ ప్రధాన బాధ్యులు పునాటి పిచ్చయ్య ఎరి కృష్ణారావు ఎర్రి నరసింహారావు చెరుకూరు నరసింహారావు కటికి సుబ్బయ్య ఎర్రి సత్యం తోట కృష్ణయ్య దుగ్గదేవర సీతారామయ్య తోట మురళి ఆలయ అర్చకులు కంచల సతీష్ శర్మ కోలేటి సీతారామయ్య కోలేటి జగ్గయ్య జొన్నలగడ్డ సత్యం దమ్మాలపాటి నాగేశ్వరరావు భూక్య అంజయ్య యాస వెంకయ్య తదితరులు పాల్గొన్నారు





మధిర ప్రభుత్వం ఆసుపత్రిలో నలుగురు వైద్యుల సస్పెన్షన్

విధుల పట్ల నిర్లక్ష్యం,సమయపాలన పాటించకపోవడంతో

కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు.

జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్.

ఖమ్మం /మధిర /నవంబర్ 20 / అక్షరం న్యూస్

:-విధుల పట్ల నిర్లక్ష్యం వహించి సమయపాలన పాటించని మధిర ఏరియా ఆసుపత్రికి చెందిన నలుగురు వైద్యులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజశేఖర్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ?ఈ నెల 19న మధిర ఏరియా ఆసుపత్రిలో జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ నిర్వహించిన సమావేశంలో వైద్యులు,సిబ్బంది అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని.లేనిపక్షంలో కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ శుక్రవారం (20.11.2026) నాడు నిర్దేశిత సమయానికి విధులకు హాజరుకాకపోవడంతో ఆసుపత్రి కార్యకలాపాలకు, ప్రజలకు అందాల్సిన వైద్య సేవలకు ఆటంకం కలిగే అవకాశం ఉన్నందున ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించామని తెలిపారు. ?మధిర ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఇచ్చిన నివేదిక మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం తెలంగాణ సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనలు-1991 లోని రూల్ 8(1)(ఎ) కింద నలుగురు వైద్యులను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజశేఖర్ గౌడ్ తెలిపారు. సస్పెన్షన్‌కు గురైన వారిలో డిప్యూటీ సివిల్ సర్జన్ (జనరల్ మెడిసిన్) డాక్టర్ కె.అనిల్ కుమార్,సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (పిడియాట్రిక్స్) డాక్టర్ డి.శ్రీను,సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (ఆర్థోపెడిక్స్) డాక్టర్ ఎం.వెంకటేశ్వర్లు, మరియు సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (రేడియాలజీ) డాక్టర్ పి.శ్రీకాంత్ ఉన్నారన్నారు.సస్పెన్షన్ కాలంలో వీరందరి హెడ్ క్వార్టర్స్ ఖమ్మంగా నిర్ణయించబడిందని, ముందస్తు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అలాగే తమ వద్ద ఉన్న రికార్డులు,ఫైళ్లు, పరికరాలను మెడికల్ సూపరింటెండెంట్ సూచించిన అధికారికి అప్పగించాలని ఆదేశించారు. ?ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం వహించినా ఉపేక్షించేది లేదని, వైద్యులు,సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ ఈ సందర్భంగా హెచ్చరించారు.



ఈపీఎస్-95 పెన్షన్‌లో వివక్షకు తావివ్వొద్దు

01-09-2014కు ముందు, ఆ తర్వాత పదవీ విరమణ

చేసిన అర్హులైన ఉద్యోగులందరికీ సమాన న్యాయం చేయాలి

జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :

ఈపీఎస్-95 పెన్షన్ విషయంలో 2014 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు, ఆ తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగుల మధ్య వివక్ష చూపకుండా అర్హులైన ప్రతి పెన్షనర్‌కు సమాన న్యాయం కల్పించాలని ఎన్టీపీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రేవా) నాయకులు ఆకుల రామకిషన్, ముత్యాల సత్తు, తిరుమల సురేందర్, మంగళంపల్లి రామనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని, కార్మిక శాఖను, ఈపీఎఫ్ఓను కోరారు.ఉన్నత వేతనాల ఆధారంగా ఈపీఎస్-95 పెన్షన్ చెల్లింపుల అమలుకు సుమారు రూ.1.109 లక్షల కోట్ల అదనపు ఆర్థిక భారం అవసరమవుతుందని ఈపీఎఫ్ఓ వెల్లడించినట్లు వచ్చిన వార్తలను వారు ప్రస్తావించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సుమారు 4.45 లక్షల మంది దరఖాస్తుదారులకు ఉన్నత పెన్షన్ ప్రయోజనాలు కల్పించాల్సి ఉండగా, ఇప్పటివరకు సుమారు 1.51 లక్షల మందికి మాత్రమే పెన్షన్ పేమెంట్ ఆర్డర్లు జారీ చేసినట్లు తెలిపారు.ఉద్యోగ జీవితమంతా ఈపీఎఫ్, పెన్షన్ నిధులకు చట్టబద్ధంగా చందాలు చెల్లించిన ఉద్యోగులకు వారి వాస్తవ వేతనాల ఆధారంగా అర్హత మేరకు పెన్షన్ ప్రయోజనాలు కల్పించాలన్నారు. ముఖ్యంగా 2014 సెప్టెంబర్ 1వ తేదీకి ముందే పదవీ విరమణ చేసిన ఉద్యోగులు కూడా ఎన్నో సంవత్సరాలపాటు సంస్థలకు సేవలందించారని, అధిక వేతనాలపై చందాలు చెల్లించిన అర్హులైన వారి పెన్షన్ హక్కులను కేవలం పదవీ విరమణ తేదీ ఆధారంగా నిరాకరించడం సరికాదన్నారు. పాత పేరా 11(3) ప్రకారం ఆప్షన్ ఇవ్వలేకపోయిన అర్హులైన రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను కూడా న్యాయబద్ధంగా పరిశీలించాలని కోరారు. సుప్రీంకోర్టు, ఇతర న్యాయస్థానాల తీర్పులను వాటి స్ఫూర్తికి అనుగుణంగా అమలు చేయడంతోపాటు పెండింగ్ దరఖాస్తులు, అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పెన్షన్ అనేది ప్రభుత్వం ఇచ్చే కానుక కాదని, ఉద్యోగులు తమ జీవితకాల సేవతో, చట్టబద్ధమైన చందాలతో సంపాదించుకున్న సామాజిక భద్రతా హక్కు అని స్పష్టం చేశారు. వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత, గౌరవప్రదమైన జీవనం కల్పించడమే ఈపీఎస్-95 పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పెన్షనర్‌కు సమాన హక్కులు కల్పించి, వివక్షకు తావులేకుండా న్యాయం చేయాలని రేవా నాయకులు డిమాండ్ చేశారు.

అప్పుల బాధతో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

సిద్దిపేట జిల్లా / దుబ్బాక / నవంబర్ 20 / అక్షరం న్యూస్ -:



చేసిన అప్పులు తీర్చే మార్గం లేక జీవితం మీద విరక్తి చెందిన ఒక వ్యక్తి గడ్డిమందు తాగి, అనంతరం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దుబ్బాక మండలం కమ్మరపల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై కీర్తిరాజు తెలిపిన వివరాల ప్రకారం కమ్మరపల్లి గ్రామానికి చెందిన పంబల గణేష్ (41) గ్రామంలో వ్యవసాయం చేస్తూ, భార్యాపిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల వ్యవసాయ పనుల నిమిత్తం ఒక ట్రాక్టర్ ను ఈఎంఐ లో కొనుగోలు చేశాడు. దానితోపాటు ఇంటి నిర్మాణం చేపట్టేందుకు లోన్ తీసుకున్నాడు. వ్యవసాయ పనులు సరిగ్గా లేకపోవడంతో ఈఎంఐలు, ఇంటి లోన్లు చెల్లించలేక, గత కొంతకాలంగా గణేష్ తనలో తాను బాధపడుతున్నాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి తన వ్యవసాయ పొలం వద్ద ఉన్న గుడిసెలో గడ్డి మందు తాగి, అక్కడే దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పొలానికి వెళ్ళిన భర్త ఇంటికి తిరిగి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు పొలం వద్దకు వచ్చి చూడగా, పొలం వద్ద ఉన్న గుడిసెలో ఉరి వేసుకున్న స్థితిలో గణేష్ మృతదేహం గుర్తించారు. అనంతరం జరిగిన ఘటనను గ్రామస్తులకు, పోలీసులకు చేరవేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం దుబ్బాక వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య కనకవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో మద్నూర్ విద్యార్థిని రాధికకు ప్రథమ బహుమతి

- కామారెడ్డి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి, ప్రశంసాపత్రం అందజేత



మద్నూర్ / నవంబర్ 20 (అక్షరం న్యూస్ – కామారెడ్డి)

జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మద్నూర్‌కు చెందిన విద్యార్థిని ఎం. రాధిక ప్రథమ బహుమతి సాధించి కళాశాలకు, మద్నూర్ ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చింది.భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎలక్టోరల్ లిటరసీ క్లబ్--2026 కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఏ)లో జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మద్నూర్--5086 విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీలో మద్నూర్ కళాశాల విద్యార్థిని ఎం. రాధిక తన ప్రతిభను చాటుకుంటూ ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. విజేతగా నిలిచిన రాధికకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతితో పాటు ప్రశంసాపత్రం అందజేశారు.ఈ విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ కె. అశోక్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు కళాశాల అధ్యాపక బృందం నిరంతరం కృషి చేస్తోందన్నారు. విద్య, సాంస్కృతిక, క్రీడా రంగాలతో పాటు వివిధ పోటీ పరీక్షల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ కళాశాల అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు.విద్యార్థిని రాధిక సాధించిన విజయంపై ప్రిన్సిపాల్ కె. అశోక్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి కళాశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

భక్తికి నిలువెత్తు నిదర్శనం.. జంగం మహాశయులకు కాంశెట్టివార్ దంపతుల ఘన స్వాగతం


- కార్తీక మాసంలో ఆధ్యాత్మిక భక్తిని చాటుకున్న సుజాత--సతీష్ దంపతులు
- భక్తిశ్రద్ధలతో మంగళహారతి.. సంప్రదాయాల పట్ల అపారమైన గౌరవం



మద్నూర్ / నవంబర్ 20 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

పవిత్ర కార్తీక మాసం సందర్భంగా మద్నూర్‌లో నిర్వహిస్తున్న ప్రభాత్ ఫేరీ కార్యక్రమంలో కాంశెట్టివార్ సుజాత--సతీష్ దంపతులు తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. ఆధ్యాత్మికత పట్ల ఆసక్తి, దైవభక్తిపై నమ్మకంతో జంగం మహాశయులకు తమ ఇంటి వద్ద హృదయపూర్వక స్వాగతం పలికారు.ప్రభాత్ ఫేరీలో భాగంగా జంగం మహాశయులు భక్తి గీతాలు ఆలపిస్తూ, శివనామస్మరణతో వారి ఇంటి ముందు నుంచి వెళ్తుండగా సుజాత--సతీష్ దంపతులు భక్తిపారవశ్యంతో మంగళహారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. జంగం మహాశయులను దైవస్వరూపులుగా భావిస్తూ సంప్రదాయబద్ధంగా గౌరవించడం వారి ఆధ్యాత్మిక భక్తికి నిదర్శనంగా నిలిచింది.దైవభక్తి అనేది కేవలం పూజలకే పరిమితం కాకుండా మన ఆచారాలు, సంప్రదాయాలను గౌరవిస్తూ ఆచరించడంలోనూ ఉంటుందని సుజాత--సతీష్ దంపతుల ఆత్మీయ స్వాగతం చాటిచెప్పింది. కార్తీక మాసంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తితో పాల్గొనడం మనసుకు ప్రశాంతతను అందించడమే కాకుండా కుటుంబాల్లో ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తుందని పలువురు పేర్కొన్నారు.భక్తి, విశ్వాసం, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ జంగం మహాశయులకు మంగళహారతి ఇచ్చిన కాంశెట్టివార్ సుజాత--సతీష్ దంపతుల భక్తిభావం పలువురిని ఆకట్టుకుంది.

అభిషేక్ రెడ్డి, ప్రజ్ఞ శ్రీ నూతన దంపతులను ఆశీర్వదించిన ఎల్ అండ్ టి జిల్లా మేనేజర్ టి ఎల్ కే రెడ్డి



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 20 (అక్షరం న్యూస్)

తల్లాడ:మిషన్ భగీరథ జిల్లా అధికారి ఎస్ఈ గడ్డం రాజశేఖర్ రెడ్డి స్వర్ణలత దంపతుల కుమారుడు అభిషేక్ రెడ్డి, ప్రజ్ఞ శ్రీ వివాహం శుక్రవారం సంధ్యాల జిల్లా నందు శివ గార్డెన్ లో ఘనంగా పెళ్లి వేడుక జరిగింది. ఈ వివాహ వేడుకలకు మిషన్ భగీరథ ఎల్ అండ్ టి ఖమ్మం జిల్లా మేనేజర్ టి ఎల్ కే రెడ్డి, హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి పెళ్లి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో కలకాలం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, సూపర్డెంట్ సురేష్, కాంట్రాక్టర్లు, జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చేర్మెన్ బాధ్యత లు చేపట్టిన ఆరుట్ల మహేష్ రెడ్డి

- రైతులకు మెరుగైన సేవలందిస్తాం..



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -20(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్, వైస్ చేర్మెన్, డైరెక్టర్లు, శుక్రవారం మార్కెటింగ్ అధికారి కార్యదర్శి సమక్షంలో ఛార్జి తీసుకోని సంతకం చేశారు. చేర్మెన్ గా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన ఆరుట్ల మహేష్ రెడ్డి, వైస్ చేర్మెన్ గా సడి మెల బాలయ్య,, .మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బాధ్యతలు చేపట్టారు.అనంతరం మహేష్ రెడ్డి కీ కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు శు భాకాంక్షలు తెలియజేశారు. పూలబొకేలు అందజేసి శాలువాలతో సత్కరించి అభినందించారు.తమ నియామకం కు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి ల తో పాటు ప్రతి ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలుపుకొంటున్నట్లు పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.పోతుగల్ మార్కెట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. రైతు సమస్యలను ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చించి పరిష్కరించేందుకు పాటుపడతానన్నారు. మార్కెట్ అభివృద్ధికి రైతులు, పాలకవర్గం, ప్రజాప్రతినిధులు అన్ని విధాలుగా సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో సెస్ డైరెక్టర్ సందు పట్ల అంజిరెడ్డి, జిల్లా ఆత్మ కమిటీ చేర్మెన్ కొండం రాజి రెడ్డి,మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి యెల్ల బాల్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ కరెడ్ల కొండ ల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ లు మెరుగు యాదగిరి గౌడ్, గుండం నర్సయ్య,మాజీ ఏ ఎంసి చేర్మెన్ తలారి రాణి, ఆయా గ్రామ ల సర్పంచ్ లు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,వివిధ గ్రామ ల ఉప సర్పంచ్ లు,కార్యకర్తలు. మార్కెట్ కమిటీ పాలక వర్గం. మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు

ఇందిరమ్మ బీమా పథకం లో పేర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం

- ముస్తాబాద్ మండల వ్యాప్తంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తుల స్వీకరణ!



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -20(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రం తో పాటు మండల పరిధిలో ని గ్రామల లో రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణను శుక్రవారం ఆయా గ్రామ ల సర్పంచ్ లు కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ పాలక వర్గం కలసి ప్రారంభించారు ఆయా గ్రామ ల సర్పంచ్ లు మాట్లాడు తు దరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ ఫోన్, ఇంటి నెంబర్ వెంట తీసుకురావాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ అవసరమైన పత్రాలతో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో రూ.5 లక్షల జీవిత బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. కుల, మత, వర్గ, లింగ వివక్షకు తావులేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం, లో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు బీమా, బోనస్, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను అందిస్తోందని వివరించారు.ముఖ్యంగా కుటుంబ పోషకులుగా ఉన్న 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులు మరణించినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి, ఇబ్బందుల నుంచి గట్టెక్కించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డును ప్రాతిపదికగా తీసుకుంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా మండల స్థాయి కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ గ్రామ ల సర్పంచ్ లు కాంగ్రెస్ నాయకులు, కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు

ఐఐటీ రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకుల గాంధీ..

ఖమ్మం/నవంబర్ 20 (అక్షరం న్యూస్)

ఎంతోమంది విద్యార్థుల ఐఐటీ కలను నిజ జీవితంలో సాకారం చేసి చూపిన గొప్ప విద్యావేత్త చుక్కా రామయ్య జన్మదినం సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఆయనిచ్చిన శిక్షణతో ఎంతోమంది ఐఐటీ చదివి పలు దేశాల్లో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారని, వ్యాపార రంగంలో గొప్పగా స్థిరపడ్డారని గాంధీ తెలిపారు.ఐఐటీ రామయ్యగా పేరుగాంచిన చుక్కా రామయ్య శత వసంతాలు పూర్తి చేసుకుని 101వ ఏట అడుగు పెట్టిన సందర్భంగా వారికి గాంధీ హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. చరిత్రపై చెరగని ముద్ర వేసినచుక్కా రామయ్య ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆకుల గాంధీ భగవంతున్ని ప్రార్థించారు.

టీఆర్ఎస్ ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడిగా జక్కుల సంతోష్ కుమార్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 20/అక్షరం న్యూస్: తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ఎల్లారెడ్డి మండ ల అధ్యక్షుడిగా జక్కుల సంతోష్ కుమార్ నియమితుల య్యారు. పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ నియో జకవర్గ ఇన్‌చార్జి ఎదురుగట్ల సంపత్ గౌడ్ ప్రకటించారు.

ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు జక్కుల సంతోష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన పార్టీ చీఫ్ క ల్వకుంట్ల కవితకు, నియోజకవర్గ ఇన్‌చార్జి సంపత్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యత లను సమర్థవంతంగా నిర్వహిస్తూపార్టీ అభివృద్ధికి,బలో పేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

70 ఏళ్ల రైతు సేవలకు జాతీయ పురస్కారం

- నాలుగు తరాల రైతుల విశ్వాసానికి దక్కిన గౌరవం.. జాతీయ స్థాయిలో ముల్కనూరు సహకార సంఘానికి గుర్తింపు...
- అవార్డును అందుకున్న సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి...



హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / నవంబర్ 20 / అక్షరం న్యూస్:-

రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఏడు దశాబ్దాలుగా విశిష్ట సేవలందిస్తున్న ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సంఘానికి జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. దేశవ్యాప్తంగా ఉత్తమ సేవలందిస్తున్న సహకార సంస్థలకు అందించే జాతీయ పురస్కారానికి ముల్కనూరు సంఘం ఎంపికైంది.రైతులకు రుణాలతో పాటు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పంటల మార్కెటింగ్ తదితర సేవలను అందిస్తూ నాలుగు తరాల రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకున్న సంఘం సేవలకు ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచింది.జాతీయ స్థాయిలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో పలువురు సహకార రంగ ప్రముఖుల చేతుల మీదుగా సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు ఒక్కరిది కాదని రైతులు సంఘ సభ్యులు, గత పాలకవర్గాలు, ప్రస్తుత పాలకవర్గం ఉద్యోగుల సమష్టి కృషికి దక్కిన గౌరవమని అన్నారు. రైతులకు మరింత మెరుగైన సేవలందించేందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.ఏడు దశాబ్దాలుగా రైతులకు అండగా నిలుస్తూ సహకార రంగంలో ఆదర్శంగా నిలిచిన ముల్కనూరు సంఘానికి జాతీయ పురస్కారం లభించడం పట్ల రైతులు, సభ్యులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్-20(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వర్ రావు కుమారుడైన సాయిరాం జన్మదిన సందర్భంగా చిప్పలపల్లి గ్రామంలోని 45 మంది నిరుపేదలు వృద్ధులు వికలాంగులకు 45 మంది కీ దుప్పట్లు పంపిణి చేశారు.చిప్పలపల్లి గ్రామంలో సాయిరాం జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.గ్రామ సర్పంచ్ గాడిచర్ల శ్రీనివాస్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మాట రాజమల్లు ఉప సర్పంచ్ గాడిచర్ల రామచంద్రము కొమ్మట అంజలి సీలివరీ స్వామి బొమ్మ సతీష్ చేతుల మీదుగా వీటిని పంపిణీ చేసారు. నిరుపేద కుటుంబ సభ్యులు చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

కుటుంబానికి రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా భరోసా

- వంగరలో ఇందిరమ్మ కుటుంబ బీమా దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించిన సర్పంచ్ గజ్జెల సృజన రమేష్...



హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / నవంబర్ 20 / అక్షరం న్యూస్:-
కుటుంబ పెద్దకు అనుకోని ఆపద ఎదురైతే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించనున్నారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించనుండటంతో లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని వంగర గ్రామ సర్పంచ్ గజ్జెల సృజన రమేష్ తెలిపారు.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించగా భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో శుక్రవారం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సర్పంచ్ ప్రారంభించారు.18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన కుటుంబంలోని ఒక సంపాదించే వ్యక్తికి ఈ బీమా వర్తిస్తుందని, బీమా పొందిన వ్యక్తి మరణిస్తే ముందుగా నమోదు చేసిన నామినీకి రూ.5 లక్షలు అందజేస్తారని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు బీమా పొందే వ్యక్తి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్‌తో పాటు అవసరమైన వివరాలను గ్రామపంచాయతీ కార్యాలయానికి తీసుకురావాలని సూచించారు.నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో ప్రతి కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించి. అర్హులందరికీ బీమా రక్షణ అందేలా గ్రామపంచాయతీ తరపున సహకరిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వల్లాల రమేష్, వార్డు సభ్యులు శ్రీరామోజు మొండయ్య, రమేష్, కాలువ అంజలి, బత్తిని అశోక్, గ్రామ కార్యదర్శి వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

- ఆరు లక్షల రూపాయల విలువ గల ఎన్ఓసీ పత్రాన్ని అందజేసిన మల్లారం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 20(అక్షరం న్యూస్)
తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన నీలం నరసింహారావు అనారోగ్యంతో బాధపడుతుండగా గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ ని సంప్రదించగా నీలం నరసింహారావు వైద్య ఖర్చులు నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ కి ఆరు లక్షల రూపాయల విలువ గల ఎన్ఓసి పత్రాన్ని మంజూరు చేయడం జరిగింది. మంజూరు చేసిన ఎన్ఓసీ పత్రాన్ని ఈరోజు ఉదయం మల్లవరం గ్రామ సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ చేతుల మీదుగా రైతు వేదికలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలు అందరూ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా నీలం నరసింహారావు సర్పంచ్ కిరణ్ కుమార్ కి గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్ కె సిద్ధిక్ మియా,ఉప సర్పంచ్ యశోద, మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు, సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, మాజీ కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, భూక్యా అంజయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జీవిత బీమా నిరుపేదలకు భరోసా..

- డీపీవో వినోద్ కుమార్, సర్పంచ్ కిరణ్..
- బాల్య వివాహాలు రద్దు కొరకు ప్రతిజ్ఞ...



ఖమ్మం/తల్లాడ నవంబర్ 20 (అక్షరం న్యూస్)
తల్లాడ మండలం మల్లారం గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లబ్ధిదారుల ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి జి. వినోద్ కుమార్, సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ కలిసి ఆన్ లైన్ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఈ బీమా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు భరోసా లభిస్తుందని, అర్హులైనప్రతి కుటుంబం ఈ పథకంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పథకం అమలు తీరు, ప్రయోజనాలను క్షుణ్ణంగా వివరించారు.తల్లాడ, పినపాక గ్రామ పంచాయతీలను సందర్శించి పలు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా;-బాల్య వివాహాలు రద్దు కొరకు ప్రతిజ్ఞ చేశారు.బాల్య వ్యవహారాలు పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్ రాజు, ఎంపీఓ హరి క్రిష్ణ , పంచాయతీ కార్యదర్శులు సిద్దిక్ మియా, ప్రసాద్, ఉప సర్పంచ్ యశోద, మాజీ ఉపసర్పంచ్ ఎర్రి కృష్ణారావు, ఎస్టీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు భూక్యా అంజయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్తీక శుద్ధ ద్వాదశి ... క్షీరాబ్ధి మథన ద్వాదశి..

సూర్యాపేట నవంబర్ 20 అక్షరం న్యూస్
కార్తీక శుద్ధ ఏకాదశి ఉత్థాన ఏకాదశిగా పేరుపొందింది. ఈ రోజున శ్రీమహావిష్ణువు నిద్ర నుండి మేలుకొంటాడని పురాణ కథనం. ఆ మరుసటి రోజున శ్రీమహావిష్ణువుతో తులసి కళ్యాణం నిర్వహిస్తారు. అందుకే తులసి మొక్కను, ఉసిరి మొక్కను ప్రత్యేకంగా పాతి దీపారాధన చేసి పూజలు చేస్తారు. చలిమిడి ప్రమిదల్లో నేతి దీపాలు పెట్టడం ఆచారం. దీన్నే ఉత్థాన ద్వాదశి వ్రతమనీ, క్షీరాబ్ధి ద్వాదశి వ్రతమని పిలుస్తారు. క్షీరాబ్ధి ద్వాదశి నాడు పెరుగన్నం, గోదానం చేయడం వంటివి మంచి ఫలితాలను ఇస్తాయని పురాణ కథనం. ఉసిరికాయలతో తులసి మారేడు దళాలతో శ్రీమహావిష్ణువును జిల్లేడు, మారేడు, మల్లెపూలతో పరమేశ్వరుని పూజిస్తే శ్రేయోదాయకం.

కృతయుగంలో దేవదానవులు క్షీరసాగర మథనం చేసిన రోజు కనుక ఈ రోజును క్షీరసాగర ద్వాదశి అని, క్షీరాబ్ధి ద్వాదశి అని, మథన ద్వాదశి అని అంటారు. దీన్నే చిలుకు ద్వాదశి, యోగేశ్వర ద్వాదశి, హరబోధినీ ద్వాదశి అని పిలుస్తారు. కార్తీక శుద్ధ ద్వాదశి నాడు క్షీరాబ్ధి శయన వ్రతమే కాకుండా మథన ద్వాదశి వ్రతమనే మరొక వ్రతాన్ని కూడా వైభవంగా నిర్వహిస్తారు. మథనద్వాదశి వ్రతాన్ని ప్రతి స్త్రీ ఐదు సంవత్సరాలు తప్పకుండా చేయాలని విష్ణు పురాణం, పద్మపురాణం వెల్లడిస్తున్నాయి. మథనద్వాదశి నిరంతరం క్షీరసాగరంలో ఉండే శ్రీమన్నారాయణుడు శ్రీమహాలక్ష్మిదేవితో బ్రహ్మాది దేవతలతోనూ బృందావనానికి వస్తాడని అందుకే ఈ రోజున భక్తిశ్రద్ధలతో విష్ణుపూజ చేయాలని పెద్దలు చెబుతున్నారు. పైగా ఈ రోజునే స్వామి క్షీరాబ్ధి కన్యకైన శ్రీమహాలక్ష్మిదేవిని తన అర్ధాంగిగా చేసుకున్నాడు. కనుక ఈరోజున స్త్రీలను అందరినీ లక్ష్మీస్వరూపిణిగా భావించి పసుపు కుంకుమలను ఇచ్చి దీవెనలు పొందుతారు. దేవాలయాల్లో దీపాలు వెలిగించడమే కాకుండా ఇతరులు వెలిగించిన వాటిని ఆరిపోకుండా చూస్తే సకల పాపాలు తొలగిపోతాయని ప్రతీతి. చిలుకు ద్వాదశినాడు తులసి పూజను, తులసి కాల్యాణోత్సవం విధిగా పూజాధికంగా ఆచరిస్తారు. ఆయుర్వేదానికి మన పండగలకు, వ్రతాలకు చాలా దగ్గర సంబంధం ఉంది. తులసికి ఆయుర్వేదంలో గొప్ప ప్రాధాన్యం ఉంది. ధన్వంతరి నిఘంటువులో ఇవన్నీ దేదీప్యమానంగా వర్ణితమయ్యాయి. క్షీరాబ్ధి ద్వాదశి నాడు సాయంత్రం వేళ అఖండంగా దీపారాధన చేయడమే కాకుండా ఒక మహాజ్యోతిని కూడా వెలిగించడం పూర్వాచార సదాచార సంపన్నంగా వస్తున్న ఆచారం. ఈ రోజునే విష్ణుభగవానుడు లక్ష్మీ సమేతుడై బ్రహ్మాది దేవతలతో గూడి బృందావనానికి వెళ్తాడు కావుననే క్షీరాబ్ధి ద్వాదశికి బృందావన ద్వాదశి అని కూడా పేరు కలదు.

దినాన్తే సర్వకర్మాణి సమాప్య విధివన్నృప!
ప్రదోష సమయే రాజన్ విష్ణోర్వా శంకర స్యచ!!
యధాక్తనుసారేణ దీప ప్రజ్వలనం శుభం!
భక్ష్య భోజ్యాదిభి స్సమ్య గర్చయే ద్భక్తవత్సలమ్!!

కార్తీకమాసము వ్రతమును ఆచరించినందున జీవునికి పాప నాశనమై, జ్ఞానమును పొంది తద్వారా పునరావృత్తి రహితమైన మోక్షమును పొందును. భక్తితో ఆచరించే భక్తునికి విధిగా వైకుంఠలోక ప్రాప్తి కలుగునని నానుడి.

జ్యోతిష్యశాస్త్రం ప్రకారం కార్తీకమాసమునకు కౌముదిమాసము అని పేరు. అనగా వెన్నెల మాసమని అర్థం. దీపావళి మొదలుకొని నెలరోజులపాటు సంధ్యాదీపాలను వెలిగించడం, ఆకాశ దీపాలు పెట్టడం, వరి పాలపొట్ట చ్రా డ్డ ం



ఆచరించడం శ్రేయోదాయకం. తెలుగు మాసముల యందు ఎనిమిదవది కార్తీకం. సంవత్సరంలోని పన్నెండు నెలల్లో భగవదారాధనకు మిక్కిలి ఉపయుక్తమైనది విశేషించి శివకేశవ సమారాధనం అత్యంత ప్రీతిపాత్రం కొనియాడ దగినది కార్తీకమాసం. ఇందులో గృహనిర్మాణాలను ప్రారంభిస్తే ధన, ధాన్య, కీర్తిప్రాప్తి చేకూరుతుంది. స్నానము, దీపము, భాస్కర నమస్కారాలు, గోగణపూజ, తులసి, ధాత్రి (ఉసిరిక) మహాత్మ్యం పూజ్యపూజానుక్రమణంగా ఉద్దీపితమగును. ఆమలకీ మూలే దేవారాధనం ఇత్యాది సత్కర్మలను తపోనిష్టతో ఆచరించినట్లైతే పుణ్యఫలం సంప్రాప్తిస్తుంది. ఆమలకం అనగా ఉసిరిచెట్టు. ఉసిరిచెట్టు మొదట్లో దేవారాధనం చేయాలి. కార్తీకమాసంలో ఉసిరిక చెట్టు నీడసోకే కొలను నీట స్నానము, ఉసిరిక మ్రాను ఛాయలో ఆవాసము, పూజ భోజనము, ఉసిరిక చెట్టుకు ప్రదక్షిణాలు ప్రత్యేకంగా చేయదగిన క్రియలు. ధాత్రీఫలములతో దీపము. ధాత్రిఫల భక్షణము ఆచరించవలెను. కార్తీకమాసంలో యోగనిద్రలో ఉండిన శేషశాయి అప్పుడు మేల్కొంటాడు. వైకుంఠద్వారము తెరవబడే ఉత్తరాయణం దగ్గర పడుతుంది. అందుచేత ఈ మాసంలో ఏ విధమైన వ్రతాలను ఆచరించినప్పటికీ సత్ఫలితాలు అందుతాయి.కార్తీకమాసంలో నిర్మల నీలిమ అంబరం ఆహ్లాదకరంగా శోభాయమానంగా, పరమ రమణీయంగా కానవస్తుంది. కారుమబ్బులు ఉండవు. విరబూసిన విరులు సువర్ణ వైభవంతో సౌరభాలను వెదజల్లుతుంటాయి. ఈ కార్తీకమాసంలో హైందవ సనాతన పూర్వాచార సదాచార సాంప్రదాయ ప్రామాణికమైనట్టి పంచాంగంలో వేడుకలకు ఉత్సవాలకు అనువైన యోగ్యమైన తిథులు విశేషంగా అందుబాటులో ఉంటాయి. పితృపక్షం, (పూర్వీకులకు పిండ ప్రదానం చేయడం) శ్రాద్ధకర్మలను ఈ మాసంలోనే ఆచరిస్తారు. ఈ సమయంలోనే శరదృతువు అందరినీ అలరిస్తూ గిలిగింతలు పెడుతుంది. కార్తీకమాసంలోని శరదృతువు పవిత్రజలం హంసోదకంగా పిలవబడుతుంది. మానసిక శారీరక రుగ్మతలను తొలగించి ఆయుష్షు, ఆరోగ్యాన్ని ప్రసాదించే ఉషోదయ స్నానం కార్తీకం పరమ ప్రత్యేకత. కృష్ణ యజుర్వేదంలో నుడినట్లుగా లి"అప్సుమే సోమో బ్రవీత్ ... అంతర్విశ్వాని భేషజం"లి... అనే మంత్రం ద్వారా అగస్త్య నక్షత్రం ఉదయించడం వల్ల దోషరహితమైనది శరదృతువులోని హంసోదకం నదీ ప్రవాహంలో ఔషధుల సారం గలిగి స్నానపానాదులకు అమృతతుల్యంగా ఉంటుందని చరక మహర్షి ఉద్బోధించారు.

"తులారాశిం గతే సూర్యే గంగా త్రైలోక్య పావనీ
సర్వత్ర ద్రవరూపేణ సా సంపూర్ణ భవేత్తదా!"

ఈ మంత్రంతో ప్రవాహానికి ఎదురుగాను, వాలుగానూ తీరానికి పరజ్ముఖంగా స్నానం చేయాలి. కొండల్లో కోనల్లో, అడవుల గుండా పరిగెత్తుకుంటూ వచ్చినప్పుడు అనేక ఔషధాల మీదుగా ప్రవహించడం వలన ఔషధీ ప్రభావాన్ని నదులు సంతరించుకుంటాయి. అందుచేత నది జల స్నానం అత్యంత విశేషవంతమైనది. కార్తీకమాసంలో ఉషఃకాలంలో ఆచరించే స్నానం పైన పేర్కొన్న మంత్రయుక్తంగా ఉండడం వేదోక్తంగా చెప్పబడుతున్నది.

"యన్మూలే సర్వతీర్థాని యన్మధ్యే సర్వదేవతా
యదగ్రే సర్వవేదాశ్చ తులసి త్వాం నమామ్యహమ్!"

తులసిలో సర్వ తీర్థాలు ఉంటాయి. స్త్రీలు తులసి చెట్టు ముందు దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజ చేస్తుంటారు. ఆ సమయంలో తులసి నమస్కరించి సర్వపాపాలు హరించాలని వేడుకుంటూ ఈ మంత్రాన్ని చెబుతారు. కార్తీక మాసం కృత్తికలో చంద్రుడు పరిపూర్ణుడై ఉంటాడు. అందుకే చంద్రమౌళి అనుగ్రహాన్ని పొందడానికి అభిషేక ప్రియుడైన శివున్ని ఆరాధించి తరించాలి. కార్తీక మాసంలో దీపదానం ఉత్తమ ఉత్తమ ఫలితాన్ని, ఫలాన్ని అందిస్తుంది. తులసి, మారేడు, ఉసిరికల యందు శివాలయంలోనూ వైష్ణవాలయాలను దీపాలు వెలిగించడం దీపారాధన చేయడం పుణ్యప్రదం. ప్రతిరోజు ఉదయ సంధ్యలలో లేదా సాయం సంధ్యా వేళ దీపాలు వెలిగించే వారికి సర్వశుభ ఫలితాలు లభిస్తాయి. అఖండ ఐశ్వర్య ప్రాప్తి చేకూరుతుందని శాస్త్రవచనం. మరీ ముఖ్యంగా పాడ్యమి, చతుర్థి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, చతుర్దశి, పూర్ణిమ తిథులు అత్యంత మహిమాన్వితమైనవి. కార్తీక మాసంలో నక్త వ్రత్రం విధిగా ఆచరించాలి. నక్తం అనగా పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం శివార్చన లేదా విష్ణు పూజ చేసుకుని నక్షత్ర దర్శనం చేసిన తర్వాత రాత్రి ఒక్కపూట మాత్రమే భోజనం చేయడాన్ని నక్తం నియమం అని ఆర్యోక్తి.

"కార్తికేతు కృత దీక్షా నృణాం జన్మ విమోచనీ!"

సృష్టి ఆరంభం కృత్తికా నక్షత్రంలో జరిగింది కనుక 12 మాసాల్లో కార్తీక మాసం సర్వోన్నతమైనది. ఈ 30 రోజులు అన్ని నదుల్లో, కాలువలలో, ఊటబావులలో గంగానది అంతర్లీనంగా ప్రవహిస్తూ ఉంటుందని శాస్త్రోక్తంగా చెప్పబడుతున్నది. అందుకే కార్తీకం గంగాస్నానానికి, కాశీయాత్రకు విశ్వేశ్వర దర్శనానికి ప్రశస్తంగా మారింది. కార్తీక ఏకాదశి నుండి పూర్ణిమ వరకు ఐదు రోజులు దీక్షగా హరిహరరాధనం చేయడం సర్వశ్రేష్టం. దీనినే భీష్మపంచక వ్రతము అంటారు. ఈ ఐదు రోజులలో తారాబల, చంద్రబలాలను చూసుకొని ఉత్తమమైన గురువు వద్ద ఏదైనా మంత్ర దీక్ష ఉపదేశం పొందిన, వారి అనుజ్ఞ మేరకు ఆచరించినట్లైతే మోక్ష పుణ్యఫల పదప్రదాయకంగా ఉంటుంది. కార్తీక మాసం శివకేశవ సమారాధనంగా పరిగణించబడుతుంది.

సాహితీ చక్రవర్తి, పద్య శిరోమణి తూపురాణి వేంకటకృష్ణమాచార్యులు తెలుగు ఉపన్యాసకులు ప్రభుత్వ జూనియర్ కళాశాల సూర్యాపేట
చరవాణి: 9493755741

కొనుగోలు కేంద్రాల్లో రైతన్నల ఎదురుచూపులు

- 40 రోజులుగా కల్లాల్లోనే ధాన్యం.. పట్టించుకోని ప్రభుత్వం.
- దళారుల చేతుల్లో అన్నదాతల నిలువు దోపిడీ.
- రైతుల కష్టాలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జాజా ల సురేందర్.
- 2,3 రోజుల్లో కొనుగోళ్లు ప్రారంభించకపోతే జిల్లా బంద్ కు పిలుపు.. కలెక్టరేట్ ముట్టడికి హెచ్చరిక.

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ నవంబర్ 20/అక్షరంన్యూస్: ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేం దుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు.పంటచే తికొచ్చి 40 రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రాలు ప్రా రంభం కాకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ కొనుగోళ్లలో జాప్యాన్ని ఆస రాగా చేసుకుంటున్న ప్రైవేటు వ్యాపారులు, దళారులు రైతుల అవసరాన్ని సొమ్ము చేసుకుంటూ తక్కువ ధర లకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలువెల్లు వెత్తుతున్నాయి.లింగంపేట్ మండలంలో రైతులు ఎదు ర్కొంటున్న ఈ సమస్యలను ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ శుక్రవారం స్వయంగా రైతులను కలి సి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు త మ గోడును ఆయనకు వివరించారు.కొనుగోలుకేంద్రాలు ప్రారంభించకపోవడంతో ప్రైవేటు వ్యాపారులను ఆశ్ర యించాల్సి వస్తోందని, వారు క్వింటాల్ సన్న వడ్లకు కేవ లం రూ.2,800 మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు సన్న వడ్లపై ప్రభుత్వం ప్రకటించినబో నస్ అందడం లేదని, దొడ్డు రకం ధాన్యాన్నికొనుగోలు చే సేవారు లేకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉ న్నారని జాజాల సురేందర్ పేర్కొన్నారు. ఒకవైపు తక్కు వ ధరలకు కొనుగోలు చేస్తుండగా,మరోవైపు క్వింటాలు కు 6 కిలోల వరకు తరుగు తీస్తూ రైతులకుమరింతన ష్టం కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



దళారుల చేతుల్లో రైతులకు కష్టాలు..

లింగంపేట్ మండలం భవానిపేట్ గ్రామంలో కర్ణాటక నుంచి వచ్చిన కొందరు వ్యాపారులు సుమారు పది లా రీల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు డబ్బులుచెల్లిం చకుండా ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి వెళ్లిపోయినట్లు రైతులు తెలిపారని మాజీ ఎమ్మెల్యే వెల్లడించారు. పంటను అ మ్ముకున్నా చేతికి డబ్బులు అందని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థ సక్ర మంగా పనిచేయకపోవడం వల్లే రైతులు దళారుల బారి న పడుతున్నారని విమర్శించారు.

రైతులకు న్యాయం చేయాలి..

సన్న వడ్లకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను వెంటనే వి డుదల చేయాలని, యాసంగి రైతుబంధు నిధులనుజ మ చేయాలని జాజాల సురేందర్ డిమాండ్ చేశారు.స న్న , దొడ్డు రకం ధాన్యాన్ని ఎలాంటి కోతలు, తరుగు లే కుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. రైతు లు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోకుండా ప్ర భుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాల ని సూచించారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం జి ల్లా సహకార అధికారితో (డీసీవో) ఫోన్‌లో మాట్లాడిన ట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యంచేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైతుల సహనాన్ని పరీక్షించవద్దు..

రాబోయే రెండు, మూడు రోజుల్లోగా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని జాజాల సురేందర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలోరైతు ల పక్షాన జిల్లా బంద్‌కు పిలుపునివ్వడంతో పాటు కలెక్ట రేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.పంట పండించి న రైతు తన ధాన్యాన్ని అమ్ముకోవడానికి రోజుల తరబ డి ఎదురుచూడాల్సిన పరిస్థితి మారాలని, దళారుల దో పిడీకి అడ్డుకట్ట వేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించా ల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశా రు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండలకేంద్రాని కి చెందిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు .

ఉమ్మడి ఖమ్మం జిల్లా కబడ్డీ జట్టుకు యూనివర్సల్ విద్యార్థిని ఎంపిక..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 20 (అక్షరం న్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లా కబడ్డీ జట్టుకు తల్లాడ యూనివర్సల్ విద్యాలయానికి చెందిన పదో తరగతి విద్యార్థిని నంద్యాల భార్గవి ఎంపికైంది. శుక్రవారం మధిర మండలం లోని చెన్నూర్ లో నిర్వహించిన బాలికల అండర్-17 కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన భార్గవిని ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టుకు ఎంపిక చేశారు.రెండు జిల్లా స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ టి.కె. ప్రసన్నన్, డైరెక్టర్ మరి సోఫియా, పీఈటీ నాగేశ్వరరావు, ఉపాధ్యాయని , ఉపాధ్యాయిలు హర్షం వ్యక్తం చేశారు. భార్గవిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

కేశ్వాపురం గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేశవపురం గ్రామ ఉపసర్పంచ్ సాదం రమేష్



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 20 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కేశవపురం గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నందు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కేశవాపురం గ్రామం ఉపసర్పంచ్ సాదం రమేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తుందని, కుటుంబంలో అనుకోని ఆపద సంభవించినప్పుడు బాధ్యత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం ఎంతో గాని ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాదం. రమేష్ సూచించారు. నమోదు కోసం ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నెంబర్ తదితర అవసరమైన వివరాలను సిద్ధం చేసుకుని సంబంధిత అధికారుల సంప్రదించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి సాదం రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా"తో పేదలకు ఎంతో లబ్ధి..

- మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి
- ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు గ్రామం, ఏదులాపురం మున్సిపాలిటీ నాలుగో వార్డులో ప్రత్యేక శిబిరాల పరిశీలన..



ఖమ్మం/ నవంబర్ 20 (అక్షరం న్యూస్)

ఏదులాపురం మున్సిపాలిటీ/ ఖమ్మం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకంతో పేదలకు చాలా మేలు జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీలోని 4వ వార్డులో స్థానిక కౌన్సిలర్ బోయిన కుమారి, ఆరెకోడు గ్రామంలో పార్టీ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, సర్పంచ్ ఆరెంపుల రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక శిబిరాలను సందర్శించారు. ఏదులాపురం 4వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి లతో కలిసి స్థానికుల వివరాలను పోర్టల్ లో ఆన్ లైన్ చేయించారు. ఆరెకోడు లో.. ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో.. దయాకర్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాల వారికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని, పూర్తి ప్రీమియం మన ప్రజా ప్రభుత్వమే భరిస్తుందని, నెల రోజులపాటు కొనసాగే నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో..: వార్డు కౌన్సిలర్లు బానోత్ నాగేంద్రప్రసాద్, దివ్య, బుర్రా మహేష్, ఆరెకోడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గునిగంటి రమేష్, సీనియర్ నాయకులు కళ్లెం వెంకటరెడ్డి, మద్ది మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సిలివేరు బాబు, పలువురు సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మతోన్మాద రాజకీయాలు చేస్తున్న

బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి.. మాస్ లైన్



ఖమ్మం/ వైరా నవంబర్ 20 (అక్షరం న్యూస్)

కొనిజర్ల మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ముఖ్య కార్యకర్తల సమావేశం వడ్డే సత్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి ఎస్కె లాల్మియా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని. దేశ కీలక వనరులను సంపదలను బడా కార్పొరేట్ శక్తులైన ఆదాని. అంబానీ లాంటి దేశ బడా కార్పొరేట్ శక్తులకు విదేశీ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆయన అన్నారు. ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ పేరుతో దళితుల. మైనార్టీల. పేద వర్గాల తమకు గిట్టని వారి ఓట్లను 13 కోట్ల నలభై లక్షలు తొలగించారని ఈ చర్యను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 12 సంవత్సరాల బిజెపి పరిపాలనలో ధనవంతులు కోటీశ్వరులుగాను. శతకోటీశ్వరులుగాను. పేదలు మరింత పేదలుగాను తయారయ్యారు. ఈనాడు భారతదేశంలో 90 కోట్ల మంది రేషన్ బియ్యం తింటున్నారంటేనే ఆయన పరిపాలన ఎంత గొప్పగా ఉన్నదో మనం అర్థం చేసుకోవచ్చు. ఆయన కి ఉదయం టిఫిన్ జపాన్ నుంచి పుట్టగొడుగులు సుమారు 60 నుంచి 70000 రూపాయలు. ఆయన ఏసుకునే సూటు బూటు 15 లక్షలు వేసిన సూటు మళ్ళీ వేయరు. ఆయన జేబులో పెన్ లక్ష రూపాయలు. ఆయన కి ప్రత్యేక విమానం. భారతదేశంలో ఏ ప్రధానమంత్రి చేయని విదేశీ పర్యటనలు. ఆయన విమానం గంటకి పదివేల లీటర్ల ఇంధనం కావాలి. దేశం వెలిగిపోతుంది. డిజిటల్ ఇండియా మేక్ ఇన్ ఇండియా. అనే పేరుతో మనకి బాత్ లో చెపుతుంటారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతుంటే భారతదేశాన్ని రావణకాష్టంగా తయారు చేశారు. భారతదేశానికి ఏ రాముడు ఆదర్శప్రాయుడు అని చెబుతున్నాడో. ఆ రామ మందిర చందాలను మాయం చేశాడు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలని తదితర డిమాండ్లతో డిసెంబర్ 29న హైదరాబాదులో జరిగే ప్రజా గర్జన ప్రదర్శన భారీ బహిరంగ సభను ప్రజలు ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొనిజర్ల మండల నాయకులు పాశం అప్పారావు మేడికొండలరావు వడ్డే సత్యం రాపోలు కృష్ణ గండికోట లక్ష్మణ్ కోయడ లక్ష్మీనారాయణ గోగుల వెంకన్న గండికోట బాబు తదితరులు పాల్గొన్నారు

కిషోర్ నాయక్ గృహప్రవేశ వేడుకకు హాజరైన దయాకర్ రెడ్డి ..



ఖమ్మం/ నవంబర్ 20 (అక్షరం న్యూస్)

ఏదులాపురం: కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షులు భానోత్ కిషోర్ నాయక్ గృహప్రవేశ వేడుక 26వ డివిజన్ పరిధి(పెద్దతండా) లో శుక్రవారం జరగగా.. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వస్త్రాలు అందజేసి.. శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, పలువురు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా

రీసర్వేను పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 20 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని బసవపురం గ్రామంలో భూ రిసర్వేను కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రీ సర్వే జరుగుతున్న తీరును అక్కడ ఉన్న అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని, రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలని ఆదేశించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ ఐ మహమ్మద్ నసీమ్, పలు అధికారులు ఉన్నారు.

ఇడ్లీలను ప్రోటీన్లు ఉండేలా ఆరోగ్యకరంగా ఇలా తయారు చేసుకోండి.. ఎంతో రుచిగా ఉంటాయి..

ఆరోగ్యకరమైన ఆహారం అంటే రుచిలేని వంటకాలే తినాలని, ఇష్టమైన పదార్థాలకు దూరంగా ఉండాలని చాలామంది భావిస్తుంటారు. కానీ సంప్రదాయ వంటకాలకు చిన్న మార్పులు చేస్తే రుచితోపాటు పోషకాలు కూడా పొందవచ్చు. ఇందుకు మంచి ఉదాహరణ అధిక ప్రొటీన్లు ఉండే మినీ ఇడ్లీలు. ఈ అల్పాహారంలో 23 గ్రాముల ప్రొటీన్ ఉండడంతోపాటు 300 కేలరీల కంటే తక్కువ శక్తి లభిస్తుంది.

కావల్సిన పదార్థాలు..

ఈ ఇడ్లీల తయారీకి 100 గ్రాముల మొలకెత్తిన పెసలు, 100 గ్రాముల తక్కువ కొవ్వు ఉండే పనీర్, 30 గ్రాముల ఓట్స్, 50 గ్రాముల తక్కువ కొవ్వు పెరుగు, ఒక టీ స్పూన్ జీలకర్ర, తగినంత ఉప్పు, అర టీ స్పూన్ ఈనో, అవసరమైనంత నీరు తీసుకోవాలి. పోపు కోసం అర టీ స్పూన్ ఆలివ్ నూనె, అర టీ స్పూన్ ఆవాలు, అర టీ స్పూన్ మినప్పప్పు, ఒకటి లేదా రెండు ఎండు మిరపకాయలు, ఆరు నుంచి ఎనిమిది కరివేపాకులు, కావాలనుకుంటే పచ్చిమిర్చి, కొద్దిగా ఉప్పు సిద్ధం చేసుకోవాలి.

పేదల జీవితాల్లో కొత్త వెలుగులు ...

- 20వ వార్డులో 26 మందికి నూతన పెన్షన్లు పంపిణీ చేసిన..
- 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు



ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 20 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత,వితంతు మరియు ఒంటరి మహిళల పెన్షన్లు మొత్తం 26 మందికి అందాయి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ మున్సిపాలిటీ చైర్మన్ కాపా చంద్రకళ మురకృష్ణ సహకారంతో 20వ వార్డుకు 26 నూతన పెన్షన్లు మంజూరు కావడం పట్ల వార్డు ప్రజల తరఫున ఎమ్మెల్యే కి కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యామ్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉండ్రు వరలక్ష్మి శ్యామ్ బాబు మాట్లాడుతూ పేదలకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు ప్రభుత్వం అందించే పెన్షన్లు ఎంతో భరోసానిస్తున్నాయని, వారి జీవితాల్లో ఆర్థికంగా కొంత చేయూతనిస్తూ కుటుంబాలకు,అండగా, నిలుస్తున్నాయని తెలిపారు.అనంతరం కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యామ్ బాబు తన చేతుల మీదుగా 26 మంది లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరు పత్రాలను అందజేసి, వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వార్డ్ కాంగ్రెస్ నాయకులు వంకడోత్ బిక్యా, పండు,దుర్గా , ఎస్ కె రహీం, నాగేశ్వరరావు, నాగమణి, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు

వైరా మున్సిపాలిటీ 1వ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం..



ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 20 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ 1వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం -- రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కార్యక్రమాన్ని వైరా మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్‌స్థానిక కౌన్సిలర్ మోరు శ్రీకాంత్ సమక్షంలో ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కుటుంబానికి జీవనాధారంగా ఉంటూ సంపాదించే వ్యక్తికి అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతే,ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా రూ.5 లక్షల జీవిత బీమా ఆర్థిక భరోసాగా నిలుస్తుందని తెలిపారు,పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకం ఎంతో అండగా ఉంటుందని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మోరు శ్రీకాంత్ దగ్గరుండి వార్డు ప్రజలకు పథకం గురించి వివరించి,అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మేడూరీ రామచంద్ర రావు,మున్సిపల్ మేనేజర్ సుధీర్ మున్సిపల్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

నీటి పొదుపు పై అవగాహన కరపత్రాలను ఆవిష్కరించిన ఎంఈఓ ..



ఖమ్మం/పెనుబల్లి నవంబర్ 20 (అక్షరం న్యూస్)

పెనుబల్లి/ టేకులపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు నీటి పొదుపు అవగాహన పై కరపత్రాలు ముద్రించి ప్రచారం చేశారు. సుమారు 20వేల కరపత్రాలను గ్రామాలలో పంచారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల సంరక్షణ నీటి పొదుపు అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కరపత్రాలను మండల విద్యాధికారి మోహన్ రావు ఆవిష్కారం చేశారు.ఎల్ నినో పరిస్థితులు దృష్ట్యా ప్రజలు నీటి వినియోగం పొదుపుపట్ల సరైన అవగాహనతో ఉంటే పరిస్థితులను అధిగమించవచ్చని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.పాఠశాల విద్యార్థుల చేత ప్రిన్సిపల్ టీబి రూపస్ జలప్రతిజ్ఞ చేయించారు .. ఈ కార్యక్రమానికి పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు కందుల రవి కంబాటి బిక్షపతి తోరణి నాగేంద్ర పర్యవేక్షించారు. పాఠశాల సోషల్ ఉపాధ్యాయులు మాలోతు రాంప్రసాద్, నాగమణి రాంబాబు మార్గ నిర్దేశం చేశారు.

ఘనంగా ప్రారంభమైన ఇందిరమ్మ జీవిత బీమా పథకం..

- ప్రారంభోత్సవానికి హాజరైన మంగాపురం
- గ్రామ ఉప సర్పంచ్ గుజ్జర్లపూడి చింటు



ఖమ్మం/తల్లాడ. నవంబర్ 20 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ బీమా పథకం మంగాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మంగాపురం గ్రామ ఉప సర్పంచ్ గుజ్జర్లపూడి చింటు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ను ప్రవేశపెడుతోందన్నారు . ఈ పథకానికి తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు గల కుటుంబ పెద్ద అర్హుడన్నారు .ఎలాంటి ప్రీమియం చెల్లించ కుండ అర్హులైన కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ కుటుంబ జీవిత బీమా లో పేరు నమోదు చేసుకొవాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సెక్రటరీ పరుశురాం , అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

తెలగవరం గ్రామంలో ఇందిరమ్మ జీవిత బీమా ఆన్లైన్ కౌంటర్ ను ప్రారంభించిన.. సర్పంచ్ భూక్యా కాళోజీ



ఖమ్మం/తల్లాడ నవంబర్ 20 (అక్షరం న్యూస్)

తెలగ వరం గ్రామ పంచాయతీ లో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం..గ్రామ సభ అనంతరం ఆన్లైన్ కౌంటర్ ను ప్రారంభించిన సర్పంచ్ కాళోజీ , ఉప సర్పంచ్ సిలివేరు నరసింహారావు ,ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ ,గ్రామ పెద్దలు మోతుకూరి శ్రీనివాసరావు , మస్తాన్ , వారాల వెంకటి , ఏ పూరి నవ్య, అంగన్వాడీ టీచర్లు విఘ్నేశ్వరీ, సత్యవతి , ఈజిఎస్ ఎఫ్ ఏ స్వప్న,షిర్డీ, విఓఏ విజయ లక్ష్మి,సిబ్బంది గాంధీ,బాబు,తదితరులు పాల్గొన్నారు.



తన కుమార్తె అన్న ప్రాసన వేడుక కు ఎమ్మెల్యే దంపతులను ఆహ్వానించిన..జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి



ఖమ్మం/తల్లాడ. నవంబర్ 20 (అక్షరం న్యూస్)

ఆదివారం తల్లాడ వెంకటగిరి క్రాస్ రోడ్డు ఆర్ బి గార్డెన్ లో జరగనున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి– నవ్య దంపతుల కుమార్తె అన్న ప్రాసన వేడుక కు హాజరుకావాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి కి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దయానంద్ విజయకుమార్ కి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అడపా అనిల్ ఆహ్వానం అందించారు.ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే దంపతులు కచ్చితంగా అన్న ప్రాసన వేడుక కు హాజరవుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ)..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 20 (అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శుక్రవారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో కుటుంబ పెద్ద ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి అండగా ఈ పథకం చేయుతను అందిస్తుందని తెలిపారు. ఈ పథకం కింద ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక భరోసాగా ప్రభుత్వం అందిస్తుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ వెంకటేశ్వరరావు, తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్లు తుమ్మలపల్లి రమేష్, సూదా హనుమంతరావు, నాయకులు పులి వెంకట నరసయ్య, కోసూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ భీమా పథకం ఆన్లైన్ ను ప్రారంభించిన సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి నరసింహారావు



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 20 (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామపంచాయతీ నందు ఇందిరమ్మ భీమా

పథకం ను సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి నరసింహారావుశుక్రవారం ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ బీమా పథకం బిల్లుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ను ప్రవేశపెడుతోంది.ఈ పథకానికి తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు గల కుటుంబ సభ్యులు మాత్రమే అర్హులు.ఎలాంటి ప్రీమియం చెల్లించ కుండ అర్హులైన కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించబడుతుంది. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ కుటుంబ జీవిత బీమా లో పేరు నమోదు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్, గ్రామపంచాయతీ కార్యదర్శి బి. సాయి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలోమాదకద్రవ్యాల నివారణపై అవగాహన..

- ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి



ఖమ్మం/ నవంబర్ 20 (అక్షరం న్యూస్)

ఖమ్మం డివిజన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వినియోగం వలన విద్యార్థుల ఆరోగ్యం, చదువు మరియు మానసిక ఎదుగుదల పై ప్రతికూల ప్రభావం చూపుతుందని, మాదక ద్రవ్యాలు వినియోగం వల్ల వ్యక్తులతో పాటు వారి కుటుంబాలు, కూడా నష్టపోతాయని అటువంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మన భవిష్యత్ మన చేతుల్లో ఉందని దానిని మంచిగా మలచుకుంటే ఉజ్వలమైన భవిష్యత్తు మన సొంతం అవుతుందని, మన భావి జీవితానికి మనమే రూపకర్తవమని తెలిపారు. మాదకద్రవ్యాల ప్రమాదాల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు "మీలో ఎవరు కోటీశ్వరుడు" కార్యక్రమంలో సోమిరెడ్డి గారికి ఎదురైన అనుభవాల గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఆయన తన అనుభవాలను పంచుకుంటూ, వివిధ పోటీ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో వివరించారు. లక్ష్యాన్ని ముందే నిర్ణయించుకుని, సిలబస్‌ను అర్థం చేసుకుని, ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. ప్రతిరోజూ వార్తాపత్రికలు చదివి సాధారణ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని, గత ప్రశ్నపత్రాలు, మాక్ టెస్టుల ద్వారా సాధన చేయాలని చెప్పారు. ఓటమికి వెనకడుగు వేయకుండా పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థినులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామయ్య, నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ వి రమ్య, ఎస్ఐ వెంకన్నచందు, ఉపాధ్యాయులు,ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ వార్షిక సదస్సులో పాల్గొన్న... వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం/ వైరా నవంబర్ 20 (అక్షరం న్యూస్)

హైదరాబాద్‌లో నిర్వహించిన 85వ వార్షిక ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సుల వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గానికి చెందిన రోడ్లు, భవనాల శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఈ సదస్సుకు హాజరయ్యారు. రోడ్ల నిర్మాణం, ఆధునిక రహదారి సాంకేతికత, నాణ్యత ప్రమాణాలు, రహదారుల అభివృద్ధికి సంబంధించిన నూతన విధానాలు తదితర అంశాలపై నిర్వహించిన ఈ సదస్సులో పాల్గొని సంబంధిత అంశాలను తెలుసుకున్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన నలుగురు వైద్యుల సస్పెన్షన్..

- జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 20 (అక్షరం న్యూస్)

విధుల పట్ల నిర్లక్ష్యం వహించి, సమయపాలన పాటించని మధిర ఏరియా ఆసుపత్రికి చెందిన నలుగురు వైద్యులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 19న మధిర ఏరియా ఆసుపత్రిలో జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ నిర్వహించిన సమావేశంలో వైద్యులు, సిబ్బంది అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, లేనిపక్షంలో కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ, శుక్రవారం (20.11.2026) నాడు నిర్దేశిత సమయానికి విధులకు హాజరుకాకపోవడంతో ఆసుపత్రి కార్యకలాపాలకు, ప్రజలకు అందాల్సిన వైద్య సేవలకు ఆటంకం కలిగే అవకాశం ఉన్నందున ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించామని తెలిపారు. మధిర ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఇచ్చిన నివేదిక మేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం, తెలంగాణ సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనలు-1991 లోని రూల్ 8(1)(ఎ) కింద నలుగురు వైద్యులను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ తెలిపారు. సస్పెన్షన్‌కు గురైన వారిలో డిప్యూటీ సివిల్ సర్జన్ (జనరల్ మెడిసిన్) డాక్టర్ కె. అనిల్ కుమార్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (పిడియాట్రిక్స్) డాక్టర్ డి. శ్రీను, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (ఆర్థోపెడిక్స్) డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, మరియు సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (రేడియాలజీ) డాక్టర్ పి. శ్రీకాంత్ ఉన్నారన్నారు.సస్పెన్షన్ కాలంలో వీరందరి హెడ్ క్వార్టర్స్ ఖమ్మంగా నిర్ణయించబడిందని, ముందస్తు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అలాగే, తమ వద్ద ఉన్న రికార్డులు, ఫైళ్లు, పరికరాలను మెడికల్ సూపరింటెండెంట్ సూచించిన అధికారికి అప్పగించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం వహించినా ఉపేక్షించేది లేదని, వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

మరణానంతరం ఇద్దరు అంధులకు చూపునిచ్చిన స్వప్న



నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందనలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : మరణానంతరం కూడా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపేలా పెద్దపల్లికి చెందిన రాందేని స్వప్న కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. స్వప్న మరణానంతరం ఆమె నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.పెద్దపల్లి జిల్లా కూనారం రోడ్డుకు చెందిన రాందేని స్వప్న శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు నేత్రదానం చేసేందుకు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారిని సంప్రదించారు. ఆయన సమన్వయంతో వాసన్ ఐ బ్యాంక్ సాంకేతిక నిపుణుడు చందు సహకారంతో స్వప్న కార్నియాలను సేకరించి సికింద్రాబాద్ ఐ బ్యాంకుకు తరలించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించే అవకాశం కలిగింది.

మరణించిన వ్యక్తి అవయవాలు, నేత్రాల దానం ద్వారా మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని చాటిచెప్పిన స్వప్న కుటుంబ సభ్యులు భర్త రాందేని మనోహర్, కుమార్తెలు శ్రుతిక, అరూషి, తల్లి ఇండ్ల ఐలక్క, తమ్ముడు వేణుగోపాల్, పెట్టేం సుధాకర్‌లకు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారు రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎల్. చంద్రమౌళి, అధ్యక్షుడు ఎ. రాజమౌళి, ప్రధాన కార్యదర్శి ఎల్. రాజమౌళి, పట్టణ బాధ్యులు రాజలింగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 30న గోదావరి మాతకు మహా హారతి

వేదమంత్రోచ్ఛరణల మధ్య నిర్వహణ.. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి



జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గోదావరి నదీమతల్లికి మహా హారతి కార్యక్రమాన్ని ఈ నెల 30వ తేదీ సోమవారం నిర్వహించనున్నట్లు గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి ఖ్యాతం వెంకటరమణ తెలిపారు. సుందిళ్లలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సమీపంలోని గోదావరి తీరంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా సుందిళ్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో భక్తులకు కార్యక్రమ వివరాలను తెలియజేస్తూ, గోదావరి మాతకు నిర్వహించే మహా హారతిలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని గోదావరి మాత ఆశీస్సులు పొందాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధి కాసిపేట సంతోష్ కుమార్, దేవాలయ ఈఓ రాజ్ కుమార్, ప్రధాన అర్చకులు జయంత్ శర్మ, అర్చకులు కౌశిక్ శర్మ, దేవాలయ డైరెక్టర్లు రేణికుంట్ల రవీందర్, మాటూరి సమ్మయ్య, గుండా రమేష్, మాటూరు లక్ష్మణ్, ముద్ద మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకున్న జీఎంఆర్ ఫౌండేషన్

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచిన గుట్టపు మచ్చేందర్.



సంగారెడ్డి జిల్లా/ సిర్గాపూర్/ నవంబర్ 20 / అక్షరం న్యూస్:సిర్గాపూర్ మండలానికి చెందిన లొద్ద నగేష్ మ రణంతో విషాదంలో మునిగిన ఆయన కుటుంబానికి జీ ఎంఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. ఈ విషయం తె లుసుకున్న జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుట్టపు మచ్చేందర్ వెంటనే స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సిర్గాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజు పటేల్ మృతుడి కుటుంబాన్నిపరామర్శించి ఆర్థిక సహాయం అందజేశా రు.కుటుంబసభ్యులకుధైర్యంచెప్పి,కష్టకాలంలోఅండగా ఉంటామని భరోసా కల్పించారు.ఆపదలో ఉన్న నిరుపే ద కుటుంబాలనుఆదుకోవడమే లక్ష్యంగా జీఎంఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సేవా కార్యక్రమాలకు ప్రశంసలు.

ఆపదలోఉన్ననిరుపేదకుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ, కష్టసమయాల్లో వారికి అండగా నిలుస్తున్న జీఎంఆర్ ఫౌండేషన్ సేవలను పలువురు అభినందించా రు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్.పార్టీసీనియర్.నాయకులుబసవరాజుపటేల్, యువ నాయకులు నర్సగౌడ్, సం గమేశ్,వెంకటేశం, నారాయణ, హనుమాన్లు,అశోక్,బిక్షపతి,బాలయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రామగుండం బరిలోకి కోలేటి దామోదర్!

- **2028 ఎన్నికలే లక్ష్యంగా రాజకీయ అడుగులు.. బీఆర్ఎస్ టికెట్‌పై ఆశలు**
- **ఇప్పటికే ముగ్గురు నేతల మధ్య పోటీ.. నాలుగో అభ్యర్థిగా తెరపైకి సీనియర్ నాయకుడు**

జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :రామగుండం నియోజకవర్గ రాజకీయాల్లో 2028 అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే వేడి మొదలైంది. బీఆర్ఎస్ టికెట్ ఆశిస్తున్న నాయకుల జాబితాలోకి తాజాగా మరో సీనియర్ నేత పేరు తెరపైకి వచ్చింది. మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ వచ్చే ఎన్నికల్లో రామగుండం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని గట్టి నిర్ణయంతో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. బీఆర్ఎస్ టికెట్ సాధించి ఎన్నికల బరిలో నిలవడమే లక్ష్యంగా ఆయన రాజకీయ కార్యాచరణకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

రామగుండం నియోజకవర్గం జనరల్ స్థానంగా మారిన సమయంలోనే పోటీ చేయాలనే ఆలోచన చేసినప్పటికీ, అప్పట్లో పార్టీ అగ్రనేతల సూచనల మేరకు ఆయన వెనక్కి తగ్గినట్లు సమాచారం. అయితే ఈసారి మాత్రం పోటీ విషయంలో వెనకడుగు వేయకూడదనే నిర్ణయానికి వచ్చినట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

ఇప్పటికే రామగుండం బీఆర్ఎస్ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కార్మిక నాయకుడు కౌశిక హరి, రామగుండం మండలానికి చెందిన వాళ్ల హరీష్ రెడ్డి తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. గత ఏడాది కాలంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ శ్రేణులకు, ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కోలేటి దామోదర్ కూడా పోటీకి సిద్ధమవుతుండటం నియోజకవర్గ బీఆర్ఎస్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసే అవకాశముంది.



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ వరకు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం

ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేసిన కోలేటి దామోదర్‌కు రామగుండం నియోజకవర్గంలో విస్తృత పరిచయాలు, అనుచర వర్గం ఉంది. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు సన్నిహిత శిష్యుడిగా గుర్తింపు పొందిన ఆయన, 1990లోనే అప్పటి విద్యుత్ శాఖ మంత్రి రోశయ్యను రామగుండం తీసుకొచ్చిన నాయకుడిగా రాజకీయ వర్గాల్లో గుర్తింపు పొందారు. చిన్ననాటి నుంచి కాంగ్రెస్ రాజకీయాల్లో కొనసాగిన ఆయనకు గోదావరిఖనితో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోనూ మంచి సంబంధాలు ఉన్నాయి.

అనంతరం బీఆర్ఎస్‌లో చేరిన దామోదర్, పార్టీ అధినేత కేసీఆర్ వద్ద సౌమ్యుడిగా, అందరితో కలుపుగోలుగా ఉండే నాయకుడిగా మంచి పేరు సంపాదించుకున్నట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్‌గా దాదాపు ఆరేళ్లపాటు పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో ఉంటూ అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందించే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.

రంగంలోకి దిగితే మారనున్న రాజకీయ లెక్కలు!

చాలాకాలంగా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నట్లు కనిపించినప్పటికీ, నియోజకవర్గంపై తనకున్న పట్టును తిరిగి చాటుకోవడానికి కోలేటి దామోదర్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. త్వరలోనే రామగుండం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే ముగ్గురు నేతలు టికెట్ కోసం పోటీపడుతున్న తరుణంలో దామోదర్ రంగప్రవేశం చేయడం బీఆర్ఎస్‌లో ఆసక్తికర పరిణామంగా మారింది. సీనియారిటీ, రాజకీయ అనుభవం, పాత పరిచయాలు, అనుచర బలం తనకు కలిసివస్తాయని ఆయన వర్గం భావిస్తోంది. అయితే పార్టీ అధిష్ఠానం ఎవరికి అవకాశం కల్పిస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మొత్తంగా 2028 ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ రామగుండం బీఆర్ఎస్‌లో టికెట్ రాజకీయం ఇప్పటి నుంచే రసవత్తరంగా మారుతోంది. కాంగ్రెస్ లో ఉన్న అసంతృప్తి వాదులు కూడా కోలేటి దామోదర్ పక్షాన నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. గోదావరిఖనిలోనే ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్న దామోదర్ కార్యకర్తల సమీకరణలో మంచి చాతుర్యం కలిగిన వారు. ఒకప్పుడు గోదావరిఖనిలో ఎమ్మెల్యే బరిలో నిలిచే నాయకులు ఉండేవారు ఇప్పుడు రామగుండం నుంచి బరిలో దిగుతున్నారు.

ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా అడుగులు

- **నిషేధిత ప్లాస్టిక్‌పై అధికారుల ఉక్కుపాదం.**
- **కమిషనర్ జగ్జీవన్ ఆదేశాలతో పట్టణంలో ముమ్మర తనిఖీలు.**
- **వ్యాపారుల్లో అవగాహన కల్పిస్తూ, అప్రమత్తం చేస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ పర్వేజ్.**





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 20/అక్షరం న్యూస్: పట్టణాన్ని పరిశు భ్రంగా తీర్చిదిద్దడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ,ఎల్లారెడ్డిమున్సి పాలిటీనీ ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చే దిశగా అడు గులు వేస్తోంది. నిషేధిత ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థా యిలో నియంత్రించాలనే లక్ష్యంతో మున్సిపల్ యం త్రాంగం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. మున్సిపల్ క మిషనర్ జగ్జీవన్ ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలో ము న్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పర్వేజ్ వరుస తనిఖీలు ని ర్వహిస్తూ ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం మోపుతు న్నారు.పట్టణంలోని ప్రధాన వ్యాపార ప్రాంతాలు,కిరాణా దుకాణాలు, హోటళ్లు, ఇతర వాణిజ్య సముదాయాల్లో తనిఖీలు చేపడుతూ నిషేధిత ప్లాస్టిక్ వినియోగం, విక్ర యాలపై నిఘా కొనసాగిస్తున్నారు. వ్యాపారులు నిబంధ నలను పాటించేలా సూచనలు చేస్తూ, ప్లాస్టిక్ కవర్లకు బ దులుగా పర్యావరణానికి హాని కలిగించని ప్రత్యామ్నా యాలను వినియోగించాలని అవగాహన కల్పిస్తున్నా రు.ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి, నీరు, పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపడమే కాకుండా మురుగుకాలువల్లో పేరు కుపోయి పారిశుద్ధ్య సమస్యలకు కారణమవుతున్నా యి. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగించడం వల్ల పట్టణ పరిశు భ్రతకు విఘాతం కలుగుతుందని అధికారులు భా విస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిం చడం ద్వారా స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావర ణాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో తనిఖీలు ముమ్మ రం చేశారు.మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ఆదేశాలను అమలు చేస్తూ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పర్వేజ్ క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టడం పట్టణంలో చర్చనీ యాంశంగా మారింది. కేవలం తనిఖీలకే పరిమితం కా కుండా వ్యాపారులు,ప్రజల్లో బాధ్యతాయుతమైనమా ర్పు తీసుకురావడానికి అవగాహన కార్యక్రమాలకు కూ డా ప్రాధాన్యత ఇస్తున్నారు.

ప్రజల సహకారంతోనే ప్లాస్టిక్ రహిత ఎల్లారెడ్డి సాధ్యం.

ప్లాస్టిక్ రహిత పట్టణ నిర్మాణం కేవలం మున్సిపల్ అ ధికారుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి భాగ స్వామ్యం అవసరమని ఈ కార్యక్రమం స్పష్టం చేస్తోంది. వ్యాపారులు నిషేధిత ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలక డంతో పాటు వినియోగదారులు కూడా వస్త్ర సంచులు, పర్యావరణహిత సంచులను అలవాటు చేసుకోవాలి.ప్ర జలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మున్సిపల్ సిబ్బందికి సహకరిస్తేనే ప్లాస్టిక్ రహిత ఎల్లారె డ్డి లక్ష్యం నెరవేరుతుంది.పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరో గ్యకరంగా తీర్చిదిద్దే దిశగా మున్సిపల్ యంత్రాంగం చేప డుతున్న ఈ చర్యలు ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై మరింత అవగాహన కల్పించనున్నాయి.

పటిష్టమైన దర్యాప్తుతో 76 కేసుల్లో 112 మందికి శిక్షలు

8 కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు.. మొత్తం రూ.7.44 లక్షల జరిమానా

జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నేరస్తులకు చట్టప్రకారం శిక్షలు పడేలా పటిష్టమైన దర్యాప్తు చేపట్టి, బాధితులకు న్యాయం చేయడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. 2026 సంవత్సరంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 76 కేసుల్లో 112 మంది నిందితులకు న్యాయస్థానాలు శిక్షలు విధించాయని వెల్లడించారు.నేరాల దర్యాప్తులో నాణ్యత, శాస్త్రీయ ఆధారాల సేకరణ, న్యాయస్థానాల్లో పటిష్టమైన సాక్ష్యాల సమర్పణతో ఈ ఫలితాలు సాధించిన పోలీసు అధికారులు, కోర్టు డ్యూటీ సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

వివరాల ప్రకారం.. 8 కేసుల్లో 8 మందికి జీవిత ఖైదుతో పాటు రూ.55 వేల జరిమానా, 2 కేసుల్లో ఐదుగురికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.21 వేల జరిమానా విధించారు. మరో కేసులో ఒకరికి 12 సంవత్సరాల జైలు శిక్ష, రూ.2 లక్షల జరిమానా, 9 కేసుల్లో 10 మందికి పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.90 వేల జరిమానా విధించారు. ఒక కేసులో ఒకరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా, 5 కేసుల్లో ఏడుగురికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.84 వేల జరిమానా విధించారు. మరో 39 కేసుల్లో 49 మందికి నాలుగేళ్లలోపు జైలు శిక్షలు, జరిమానాలు విధించగా, 11 కేసుల్లో 31 మందికి రూ.1,30,300 జరిమానా మాత్రమే విధించారు. ఈ కేసులన్నింటిలో కలిపి న్యాయస్థానాలు రూ.7,44,500 జరిమానా విధించాయి. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. కేసు నమోదు నుంచి దర్యాప్తు పూర్తి చేయడం, శాస్త్రీయ ఆధారాలు సేకరించడం, సాక్ష్యాలను పటిష్టంగా రూపొందించడం, న్యాయస్థానాల్లో సమర్థవంతంగా ప్రవేశపెట్టడం వరకు ప్రతి దశలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.



ముఖ్యంగా మహిళలు, చిన్నారులపై నేరాలు, హత్యలు, పోక్సో వంటి తీవ్రమైన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధతో దర్యాప్తు చేపట్టి నేరం నిరూపితమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.పోలీసులు, కోర్టు సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేసినప్పుడే నేరస్తులకు శిక్షలు పడటంతో పాటు బాధితులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అంబర్ కిషోర్ ఝా సూచించారు.

రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ కమిటీ విస్తరణ

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దండ రాఘవరెడ్డి, కార్యదర్శిగా అక్కపాక శంకర్ ఎన్నిక



జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ కమిటీని విస్తరిస్తూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం ఎన్టీపీసీ సీఐటీయూ కార్యాలయంలో యూనియన్ అధ్యక్షుడు ఎండీ యాకూబ్ అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి సమక్షంలో జరిగిన సమావేశానికి జిల్లా కార్యదర్శి ఏ. ముత్యంరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యూనియన్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో కమిటీ విస్తరణ చేపట్టారు. ఈ క్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దండ రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులుగా తోట రవీందర్, కార్యదర్శిగా అక్కపాక శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో పది మంది కమిటీ సభ్యులను ఎంపిక చేశారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కార్మికుల హక్కుల సాధనకు, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఏ. ముత్యంరావు ఆకాంక్షించారు. కార్మికుల ఐక్యతతో యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షులు ఎం. రామాచారి, కాదాశి మల్లేష్, ఏ. రమేష్, బి. అశోక్, రాజయ్య, వి. శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.కె. నూరుద్దీన్, ఎన్. విజయ్, బి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బిల్కిస్ బానో కేసులో ఇద్దరు దోషుల శిక్షల సస్పెన్షన్‌పై పునరాలోచించాలి

బాధితురాలి వాదన వినాలి.. న్యాయం జరిగే వరకు పోరాడుతాం



జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : బిల్కిస్ బానో కేసులో ఇద్దరు దోషుల జీవిత ఖైదు శిక్షలను సస్పెండ్ చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయంపై ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం మహిళల భద్రత, న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసానికి విఘాతం కలిగించేలా ఉందని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులపై సుప్రీంకోర్టు పునరాలోచించి, వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

2002 గుజరాత్ మత హింసాకాండ సమయంలో గర్భిణిగా ఉన్న బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం జరగడంతో పాటు, ఆమె కుటుంబానికి చెందిన 14 మంది హత్యకు గురయ్యారని గుర్తు చేశారు. న్యాయం కోసం బాధితురాలు సుదీర్ఘ న్యాయపోరాటం చేయాల్సి వచ్చిందన్నారు. ఈ కేసులో దోషులుగా తేలిన 11 మందిని 2022లో గుజరాత్ ప్రభుత్వం విడుదల చేయడం, అనంతరం వారికి కొన్ని శక్తులు పూలమాలలతో స్వాగతం పలకడం బాధాకరమని పేర్కొన్నారు. గతంలో దోషులకు శిక్షా మినహాయింపు కల్పిస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాజాగా ఇద్దరు దోషుల జీవిత ఖైదు శిక్షలను సస్పెండ్ చేయడానికి చూపిన కారణాలు సమర్థనీయం కావని జ్యోతి అభిప్రాయపడ్డారు. ఒక దోషి శారీరక వైకల్యం తీవ్రత, మరో దోషి పేరును ఎఫ్ఐఆర్‌లో ఆలస్యంగా చేర్చడం వంటి అంశాలు జీవిత ఖైదు శిక్షను సస్పెండ్ చేయడానికి తగిన కారణాలు కావని అన్నారు. ఈ పరిణామాల్లో బాధితురాలి వాదనను వినకపోవడం న్యాయపరమైన లోపమని విమర్శించారు.బిల్కిస్ బానోకు న్యాయం చేయడం ఒక వ్యక్తికి సంబంధించిన అంశం మాత్రమే కాదని, దేశంలోని మహిళల గౌరవం, భద్రత, హక్కులకు సంబంధించిన విషయమని స్పష్టం చేశారు. మతం, కులం, లింగం ఆధారంగా వివక్ష, అణచివేత, దాడులు పెరుగుతున్న నేపథ్యంలో వాటికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు.బాధితురాలు బిల్కిస్ బానో వాదనను కోర్టు వినాలని, ఇద్దరు దోషుల శిక్షలను సస్పెండ్ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసి ఆమెకు న్యాయం చేయాలని కోడిపుంజుల జ్యోతి డిమాండ్ చేశారు. బిల్కిస్ బానోకు, ఆమె కుటుంబానికి అండగా నిలుస్తూ న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

టీయూసీసీ యూనియన్‌లోకి 55 మంది గ్రామ పంచాయతీ కార్మికుల చేరిక.

కార్మికుల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి -- టీయూసీసీ జిల్లా నాయకుడు: చిరంజీవి.



నంగనూరు మండలం/జిల్లా/మనూరు, నవంబర్ 20 (అక్షరం న్యూస్): మనూరుమండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన సుమారు 55 మంది గ్రామపంచాయతీ కార్మికులు ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ (టీయూసీ సీ) యూనియన్‌లో చేరారు .ఈసందర్భంగా నూతనంగా యూనియన్‌లో చేరినకార్మికులకుయూనియన్ తరపు నఐడీకార్డులను అందజేశారు.ఈసందర్భంగా టీయూసీసీజిల్లానాయకులు చిరంజీవి మాట్లాడుతూ గ్రామపంచాయతీకార్మికులుఎన్నోసంవత్సరాలుగా గ్రామాల్లో ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ, వారిసమస్యలుమా త్రంఇప్పటికీపరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలుచే యాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, ఉ ద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌక ర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయ తీ కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసంటీయూ సీసీ నిరంతరం పోరాటం చేస్తుందనిస్పష్టంచేశారు. కార్మి కులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం సంఘ టితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమ స్యల పరిష్కారమే లక్ష్యంగా (టీయూసీసీ) ఎల్లప్పుడూ వారికిఅండగాఉంటుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో దయానంద్. మాహిపాల్,ప్రమోద్, అంజి,రాములు, బాలయ్య, మాణిక్యం, దావీద్,ప్రవీణ్,లక్ష్మయ్యతదితరులు పా ల్గొన్నారు.

రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుల నియామకం

జ్యోతి నగర్ ఎన్టివిసి, నవంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులను నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది.

రామగుండం మున్సిపల్ కాంగ్రెస్ (ఇన్‌చార్జి) అధ్యక్షులు యం.డి. ముస్తఫా ఈ నియామకాలను ప్రకటించారు. పార్టీని డివిజన్ స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు ఈ నియామకాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

నూతనంగా నియమితులైన డివిజన్ అధ్యక్షులు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.నియమితులైన డివిజన్ అధ్యక్షుల వివరాలు:

1వ డివిజన్ – గుర్రాల మల్లేష్, 2 – అందుగూరి సందీప్, 3 – జనగామ అనిల్, 4 – ఎం.డి. ముస్తఫా, 5 – మేకల కుమారస్వామి, 6 – చలకలపల్లి శ్రీనివాస్ యాదవ్, 7 – ఠాకూర్ విశాల్ సింగ్, 8 – దావు రమేష్, 9 – వీరగోని మహేష్ గౌడ్, 10 – చిగురు సాయి, 11 – గుడికందుల రవి, 12 – కుంట సదయ్య, 13 – కుకట్ల రామ్‌కుమార్, 14 – రఫీక్, 15 – తంగళ్లపల్లి సదానందం, 16 – గడ్డం తిరుపతి యాదవ్, 17 – మేరుగు రాజేశం, 18 – మరం రాజేష్ కుమార్, 19 – బొల్లం రాజు, 20 – తూటి శ్రీనివాస్, 21వ – దబ్బెట మల్లేష్ యాదవ్, 21వ – కొత్తపెల్లి రాజు, 22 – అదేపు రాజేశం, 23 – ఎం.డి. ఆసిఫ్ ఖాన్, 24 – ఎం.డి. సమదాన్ పాషా, 25వ – కేసరి భవాని ప్రసాద్, 25వ – మద్దెల నరేష్, 26 – ఎం.డి. తాజొద్దీన్, 27 – మొహమ్మద్ మొహినుద్దీన్ (పప్పి), 28 – సదుల రమేష్ పటేల్, 29వ – మహమ్మద్, 29వ – అర్షనపల్లి శ్రీనివాస్, 30 – బల్వాన్ సింగ్, 31 – తంగళ్లపల్లి ప్రకాష్, 32 – పసుల ప్రకాష్, 33 – లంబు కిషన్ రెడ్డి, 34 – ఇల్యాస్ బేగ్, 35 – సేమిటి భరత్ కుమార్, 36 – గడ్డం సంధ్యా రాణి, 37 – ధమ్మిక పవన్ కుమార్, 38 – పంజాల అంజనేయులు, 39 – మిట్ట తిరుపతి, 40 – అదేపు శ్రావంతి, 41 – మెంటం ఉదయ్ రాజ్, 42 – మరుపాక శంకర్, 43 – అలుకపెల్లి వినోద్, 44 – గజ్జల కిరణ్, 45 – బిల్ల కొమురయ్య, 46 – ఓర్సు అనిల్, 47 – అనుమ సత్యనారాయణ, 48 – గుమ్మడి రవి, 49 – అదేపు రవి, 50 – దుల్కట్ట కుమార్, 51 – ఖాజా అక్రమ్, 52 – బాల రాజ్‌కుమార్, 53 – రావుల స్వరాజ్, 54 – మట్ట శివ కుమార్, 55 – మామిడాల చంద్రమౌళి, 56 – ఎర్రోజు శ్యామ్, 57 – సోమ ప్రశాంత్, 58 – మేకల హరి కృష్ణ, 59 – ఖాజా ఫహద్, 60 – పెరవేన శ్రీను యాదవ్.నియామకం పొందిన అధ్యక్షులందరికీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

సమర్థతకు పట్టం... కాంగ్రెస్ కు నూతన పట్టణ అధ్యక్షులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నింపుతూ పార్టీ నాయకత్వం కీలక నియామకాలు చేపట్టింది. రామగుండం నియోజకవర్గ పరిధిలోని నాలుగు పట్టణాలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సూచన మేరకు పార్టీ అధిష్ఠానం ఈ నియామకాలు చేసింది.

ఎ గోదావరిఖని టౌన్ అధ్యక్షుడిగా: గుమ్మకుల తిరుపతి ఎ రామగుండం పట్టణ అధ్యక్షుడిగా: ఈడునూరి హరి ప్రసాద్ ఎ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడిగా: ముచ్చుకుర్తి రమేష్ ఎ ఎల్లంకుంట కాలనీ పట్టణ అధ్యక్షుడిగా: బండ రమేష్ రెడ్డి ను నియమించారు.

పార్టీ కోసం ఎంతో కాలంగా నిబద్ధతతో పనిచేస్తూ, క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలందిస్తున్న వీరికి ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.నూతనంగా నియమితులైన అధ్యక్షులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షల వెల్లువ కురిపిస్తున్నారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి వీరు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సింగరేణి నుంచి ఎన్టీపీసీ కనిహా ప్లాంటుకు నైనీ బొగ్గు



జ్యోతి నగర్ ఎన్టిపిసి, నవంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ఒడిశాలోని తన నైనీ బొగ్గు బ్లాక్ నుంచి అక్కడి ఎన్టీపీసీ కనిహా థర్మల్ పవర్ ప్లాంటుకు దీర్ఘకాలిక ఒప్పందం ప్రకారం బొగ్గు సరఫరా చేసేందుకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్) సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. తెలంగాణ అవసరాలు తీర్చిన తర్వాతే ఈ సరఫరా ఉంటుందని సింగరేణి స్పష్టం చేసింది. ఈ ప్రతిపాదనను ఎస్సీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి శుక్రవారం న్యూఢిల్లీలో ఎన్టీపీసీ సీఎండీ గుర్‌దీప్ సింగ్‌తో జరిగిన సమావేశంలో తెలియజేశారు.ఈ సమావేశంలో ఎస్సీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.నైనీ బొగ్గు బ్లాక్‌లో ఉత్పత్తి వివరాలను డాక్టర్ జ్యోతి ఎన్టీపీసీ చీఫ్‌కు వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రానికి ప్రాధాన్యం ఇస్తున్నామని, నైనీ బొగ్గులో అధిక భాగాన్ని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటుకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. మిగిలిన బొగ్గును స్థానిక పరిశ్రమలకు అందిస్తున్నామని చెప్పారు.ఎన్టీపీసీతో ఉన్న ప్రస్తుత బొగ్గు సరఫరా ఒప్పందాలకు అదనంగా కనిహా ప్లాంటుకు కూడా బొగ్గు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. దశాబ్దాలుగా తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల్లోని ఎన్టీపీసీ ప్లాంటులకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోందని, తెలంగాణ తర్వాత అత్యధిక వాటా ఎన్టీపీసీ ప్లాంటులకే వెళుతోందని వివరించారు.వచ్చే ఏడాది నుంచి నైనీ బొగ్గు బ్లాక్‌లో ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని, నాలుగు దశాబ్దాల పాటు ఉత్పత్తి కొనసాగుతుందని డాక్టర్ జ్యోతి తెలిపారు. కనిహా ప్లాంటుకు నైనీ బ్లాక్ దగ్గరగా ఉండటంతో దీర్ఘకాలిక సరఫరా ఒప్పందం కుదుర్చుకోవచ్చని ప్రతిపాదించారు.దీనిపై ఎన్టీపీసీ సీఎండీ గుర్‌దీప్ సింగ్ సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం కనిహా ప్లాంటుకు ఇతర ప్రభుత్వ రంగ బొగ్గు కంపెనీల నుంచి బొగ్గు అందుతోందని, నైనీ బ్లాక్ సమీపంలో ఉండటంతో అక్కడి నుంచి బొగ్గు తీసుకునే అవకాశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

‘జనవరి 12 విడుదల’ నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్..

‘దివికి దివికి’ ప్రోమో విడుదల!



విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో సెన్సేషనల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం ‘జనవరి 12 విడుదల’. సంక్రాంతి కానుకగా 2027 జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్లను చిత్రబృందం ఘనంగా ప్రారంభించింది. ఇందులో భాగంగా సినిమాలోని తొలి పాట ‘దివ్వికి దివ్వికి’ సంబంధించిన సాంగ్ ప్రోమోను తాజాగా విడుదల చేసింది. సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి స్వరాలు సమకూరుస్తుండగా, ఈ పాటతో మ్యూజికల్ మ్యాజిక్ ఖాయమని టీమ్ పోస్ట్‌లలో ఆసక్తిని రేకెత్తించింది.వెంకటేష్, కళ్యాణ్ రామ్ కలిసి నటిస్తున్న తొలి చిత్రం కావడంతో ‘జనవరి 12 విడుదల’పై ఆరంభం నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరిద్దరి సరసన కీర్తి సురేష్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్, జీ స్టూడియోస్ సౌత్, జీ మ్యూజిక్ సౌత్ వంటి ప్రముఖ సంస్థలు ఈ ప్రాజెక్ట్‌తో అనుసంధానమై ఉన్నాయి.


సంస్కారం వయసుతో పాటు పెరగాలి..

సీనియర్ జర్నలిస్ట్ వ్యాఖ్యలపై విశ్వక్ సేన్ ఫైర్!



తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన ‘ఈఎన్ఈ రిపీట్’ సినిమా గురువారం విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకు పోతోంది. ఈ నేపథ్యంలో చిత్రంపై సీనియర్ జర్నలిస్ట్ వీఎస్ఎన్ మూర్తి (ఎూచీ వీబతీష్ట్రఎ) చేసిన పరోక్ష వ్యాఖ్య లు సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపాయి. ‘ఆకాశంలో ఒక తార’ సినిమాను ప్రశంసిస్తూ.. “కుర్రాళ్ల సినిమా అంటే ఇది.. పిచ్చి గెంతులు, బూతు జోకులు కాదు” అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ‘ఈఎన్ఈ రిపీట్’ను ఉద్దేశించేనంటూ చర్చ మొదలైంది. అయితే ఈ విమర్శలపై హీరో విశ్వక్ సేన్ ఘాటుగా స్పందించారు. మరొక సినిమాను పొగుడుతూ, తమ చిత్రాన్ని పరోక్షంగా తక్కువ చేసి చూపేలా మాట్లాడిన తీరును ఆయన తప్పుబట్టారు. ‘కుర్రాళ్ల గురించి, వాళ్ల టేస్ట్ గురించి, టెస్టోస్టిరాన్ గురించి అంచనాలు వేసేంత అప్‌డేటెడ్‌గా మీరు ఉన్నారా? అన్నది నా రివ్యూ. ఒక సినిమాను మెచ్చుకోండి.. అంతేగానీ మరో సినిమాను తక్కువ చేసి మాట్లాడకండి. సంస్కారం, మంచితనం అనేవి వయసుతో పాటు పెరగాలి కానీ, తరగకూడదు’ అంటూ విశ్వక్ సేన్ గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రస్తుతం విశ్వక్ సేన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

వివాహబంధంలోకి అడుగుపెట్టనున్న టాలీవుడ్ నటుడు శివ కందుకూరి.!



ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి తనయు డు, టాలీవుడ్ యువ నటుడు శివ కందుకూరి త్వరలో వివాహబంధంలోకి అడుగుపెట్టబో తున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఆర్కిటెక్ట్ శిశిర సింహతో ఆయన వివాహం ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనుంది. తన కాబోయే జీవిత భాగస్వామి శిశిర సింహతో కలిసి దిగిన ఫొటోలను శివ కందుకూరి సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. జీవితంలో మొదలైన ఈ కొత్త, అందమైన ప్రయాణం జీవితాంతం కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో, సన్నిహితుల మధ్య వీరి నిశ్చితార్థ వేడుక జరిగినట్లు సమాచారం. డిసెంబర్‌లో పెళ్లి జరగనుండటంతో కందుకూరి కుటుంబంలో పెళ్లి సందడి మొదలైంది. ఈ జంట తమ కొత్త జీవితాన్ని ప్రారంభించబోతున్న సందర్భంగా సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

2020లో వచ్చిన చూసి చూడంగానే సినిమాతో శివ కందుకూరి హీరోగా తెలుగు తెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత గమనం, మను చరిత్ర, భూతద్దం భాస్కర్ నారాయణ, మనమే, అసగనగా వంటి చిత్రాలతో పాటు దేవిక అండ్ డానీ వెబ్ సిరీస్‌లోనూ నటించి మంచి గుర్తింపు పొందారు. ఇటీవలే ఆయన నటించిన టాల్కమ్ పౌడర్ అనే చిత్రం కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609